रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది



| | | | | |
|---|---|---|---|---|
| सं. १ | नई दिल्ली | सोमवार | ६ मार्च, १९९५ / १५ फालगुन, १९१६ शक | खंड १० |
| No. 1 | New Delhi | Monday | 6th March, 1995 / 15th Phalgun, 1916 Saka | Vol. 10 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 6 మార్చి, 1995 / 15 ఫాల్గుణ, 1916 శక | సంపుటము. 10 |



## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

*New Delhi, 21st February, 1995 / 2nd Phalgun, 1916 Saka*

The Translations in Telugu of the following, namely :-

(1) The Trade Union Act, 1926 (Act 16 of 1926); (2) The workmen's compensation Act, 1923 (Act 8 of 1923); (3) The weekly Holidays Act, 1942 (Act 18 of 1942); (4) The Indecent Representation of women (Prohibition) Act, 1986 (Act 60 of 1986); (5) The Medical Termination of Pregnency Act, 1971 (Act 34 of 1971); (6) The Dowry Prohibition Act, 1961 (Act 28 of 1961) and (7) The Muslim Women (Protection of Rights on Divorce) Act, 1986 (Act 25 of 1986) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

### (శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 21 ఫిబ్రవరి, 1995 / 2 ఫాల్గుణ, 1916 శక*

ఈ క్రింది చట్టములు: అనగా:—

(1) ది ట్రేడ్ యూనియన్ యాక్టు, 1926 (1926లోని 16వ చట్టము); (2) ది వర్క్‌మెన్ కాంపెన్సేషన్ యాక్ట 1923 (1923లోని 8వ చట్టము); (3) ది వీక్లీ హాలిడేస్ యాక్టు, 1942 (1942లోని 18వ చట్టము); (4) ది ఇండీసెంట రిప్రెజెంటేషన్ ఆఫ్ ఉమెన్ (ప్రొహిబిషన్) యాక్టు, 1986 (1986లోని 60వ చట్టము); (5) ది మెడికల్ టెర్మినేష ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్టు, 1971 (1971లోని 34వ చట్టము); (6) ది డౌరీ ప్రొహిబిషన్ యాక్టు, 1961 (1961లోని 28 చట్టము) మరియు (7) ది ముస్లిం ఉమెన్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ ఆన్ డైవర్స్) యాక్టు, 1986 (1986లోని 25 చట్టము) ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# కార్మికుల నష్ట పరిహార చట్టము, 1923

(1923 లోని 8వ చట్టము)

(5 మార్చి, 1923)

కొన్ని కోవలకు చెందిన నియామకులు తమ కార్మికులకు దుర్ఘటన వలన కలిగిన క్షతికొరకై నష్టపరిహారం చెల్లించడానికి నిబంధనలు చేయుటకైన చట్టము.

కొన్ని కోవలకు చెందిన నియామకులు తమ కార్మికులకు దుర్ఘటన వలన కలిగిన క్షతికొరకై నష్టపరిహారం చెల్లించడానికి నిబంధనలు చేయుట ఉపయుక్తమైనందున ఇందుమూలంగా ఈ క్రింది విధంగా శాసనము చేయడమైనది.

<u>అధ్యాయము - I</u>

<u>ప్రారంభిక</u>

1. (1) ఈ చట్టమును కార్మికుల నష్టపరిహార చట్టము, 1923 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది యావద్భారత దేశానికి విస్తరించును.

(3) ఇది 1924 జూలై మొదటి దినమున అమలులోనికి వచ్చును.

2. (1) ఈ చట్టములో, విషయగతమైన, లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప- నిర్వచనములు.

1. * * * * *

(బి) "కమీషనరు" అనగా 20వ పరిచ్ఛేదం క్రింద నియమించిన కార్మికుల నష్టపరిహార కమీషనరు అని అర్థము.

(సి) "నష్టపరిహారము" అనగా ఈ చట్టము ద్వారా నిబంధించిన నష్ట పరహారమని అర్థము;

(డి) "ఆశ్రితుడు" అనగా ఒక మృత కార్మికుని బంధువులలో ఈ క్రింద తెలిపిన వారెవరైనను అని అర్థము, వారెవరనగా:-

(i) వితంతువు, మైనరు ఔరసపుత్రుడు మరియు అవివాహిత ఔరస పుత్రిక లేక వితంతువైన తల్లి; మరియు

(ii) కార్మికుడు మరణించినపుడు అతని సంపాదనపై పూర్తిగా ఆధార పడినచో, 18 సంవత్సరముల వయస్సు వచ్చిన దుర్బల పుత్రుడు, లేక అట్టి పుత్రిక;

(iii) కార్మికుడు మరణించినపుడు అతని సంపాదనపై పూర్తిగాగాని కొంతవరకు గాని ఆధారపడినచో,-

---

1. ఖండము (ఎ) 1959 లోని 8వ చట్టము ద్వారా వదలివేయబడినది.

(ఎ) విధురుడు,

(బి) వితంతువైన తల్లి తప్ప తల్లి, లేక తండ్రి,

(సి) మైనరు అనౌరస పుత్రుడు, అవివాహిత అనౌరస పుత్రిక, లేక వివాహితయైయుండి మైనరైనచో, లేక వితంతువైయుండి మరియు మైనరైనచో ఔరసయైనను అనౌరసయైనను అట్టి పుత్రిక,

(డి) మైనరు సోదరుడు, లేక అవివాహిత సోదరి, లేక మైనరైనచో వితంతు సోదరి,

(ఇ) వితంతువైన కోడలు,

(ఎఫ్) పూర్వమృత పుత్రుని మైనరు బిడ్డ,

(జి) పూర్వమృత పుత్రిక యొక్క మైనరు బిడ్డ – ఆ బిడ్డకు తల్లి దండ్రులెవరును బ్రతికియుండనియెడల, లేక

(హెచ్) తండ్రి యొక్క తండ్రి· లేక తండ్రి యొక్క తల్లి – ఆ కార్మికుని తల్లిదండ్రులెవరును బ్రతికియుండనిచో,

(ఈ) "నియామకుడు" అను పదపరిధిలో నిగమితమైనదైనను కాకున్నను, ఏదేని వ్యక్తుల నికాయము, మరియు నియామకుని ఎవరేని నిర్వాహక (మేనేజింగు) ఏజెంటు మరియు మృత నియామకుని శాసనిక ప్రతినిధి చేరియుండురు, మరియు కార్మికుడు ఎవరితో సేవా లేక శిక్షణార్థిత్వపు (అప్రెంటిషిప్) ఒప్పందము (కాంట్రాక్టు) చేసికొనినాడో ఆ వ్యక్తి, ఆ కార్మికుణ్ణి మరొక వ్యక్తి క్రింద తాత్కాలికంగా పని చేయుటకు పంపినపుడు లేక మరొక వ్యక్తి కిరాయకు ఇచ్చి నపుడు, ఆ కార్మికుడు అట్టి మరొక వ్యక్తి కొరకు పనిచేయుచున్న కాలంలో నియామకుడు అనగా అట్టి వ్యక్తి అని కూడా అర్థము;

(యఫ్) నిర్వాహక (మేనేజింగు) ఏజెంటు "అనగా మరొక వ్యక్తి యొక్క వ్యాపారమును లేక వర్తకమును సాగించు నిమిత్తము అట్టి వ్యక్తి ప్రతినిధిగా నియమితుడైన లేక వ్యవహరించుచున్న ఎవరేని వ్యక్తి అని అర్థము, కాని ఇందు ఒక నియామకునికి అధీనస్థులైన వ్యక్తిగత మేనేజరు చేరియుండడు;

(యఫ్యఫ్) "మైనరు" అనగా పదునెనిమిది సంవత్సరాల వయస్సు రాని వ్యక్తి అని అర్థము;

(జి) "పాక్షిక అశక్తత" అనగా అశక్తత తాత్కాలిక స్వభావంగలదైన యెడల, ఆ అశక్తతను కలిగించిన దుర్ఘటన జరిగినపుడు కార్మికుడు ఏ ఉద్యోగంలో పనిచేయుచుండెనో ఆ ఉద్యోగంలో ఆ కార్మికుని సంపాదన సామర్థ్యమును తగ్గించు అశక్తత అని అర్థము, మరియు అట్టి అశక్తత శాశ్వత స్వభావంగలదైనయెడల, అట్టి సమయమున కార్మికుడు ఏయే ఉద్యోగాలను చేయుటకు సమర్థుడైయుండెనో అట్టి ప్రతియొక ఉద్యోగంలోను ఆ కార్మికుని సంపాదన సామర్థ్యమును తగ్గించు నట్టి అశక్తత అని అర్థము; అయితే, అనుసూచి I యొక్క భాగము 2లో నిర్దిష్టపరచిన ప్రతియొక క్షతి శాశ్వతమైన పాక్షిక అశక్తతను కలిగించునదైనట్లు భావించవలెను;

(హెచ్) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(ఐ) "అర్హుడైన వైద్యుడు" అనగా వైద్యవృత్తిదారుల రిజిస్టరు నిర్వహణ కొరకు నిబంధనచేయు ఏదేని కేంద్ర చట్టము, ప్రొవిన్షియల్ చట్టము, లేక ఒక రాజ్య శాసనమండలి చట్టము క్రింద రిజిస్టరైన ఎవరేని వ్యక్తి అని అర్థము, లేక చివర తెలుపబడిన చట్టము అమలులోలేని ఏదేని ప్రాంతంలో రాజపత్రంలో అధిసూచన ద్వారా రాజ్య ప్రభుత్వము, ఈ చట్టము నిమిత్తం అర్హుడైన వైద్యుడుగా ప్రఖ్యానించిన ఎవరేని వ్యక్తి అని అర్థము.

(జె) × × × × × × × ×

(కె) "నావికుడు" అనగా ఏదేని ఓడ యొక్క సరంగుల (క్రూలో) నావికుడుగానున్న ఎవరేని వ్యక్తి అని అర్థము, కాని ఇందు, ఆ ఓడ యొక్క మాస్టరు చేరియుండడు.

(యల్) "పూర్తి అశక్తత" అనగా అశక్తతను కలిగించిన దుర్ఘటన జరిగినపుడు కార్మికుడు చేయగలిగియుండెడి పనులన్నిటిని చేయకుండ ఆ కార్మికుణ్ణి అసమర్థుణ్ణి – చేయునట్టి (అశక్తత) తాత్కాలిక స్వభావంగలదైనను శాశ్వత స్వభావంగలదైనను అని అర్థము;

అయితే, అనుసూచి I యొక్క భాగము 1లో నిర్దిష్టపరచిన ప్రతియొక క్షతి వలననైనను దాని భాగము 2 లో నిర్దిష్టపరచిన ఏవేని కొన్ని క్షతులు కలిగియుండి సదరు భాగము 2లో ఆ క్షతులకెదురుగా నిర్దిష్టపరచినట్లు సంపాదన సామర్థ్యం యొక్క నష్టపు వెరశి మొత్తం ఒక వంద లేక అంతకెక్కువ అగునెడల, ఆ క్షతులన్నింటి వలననైనను శాశ్వతంగా పూర్తి అశక్తత కలిగినట్లు భావించవలెను.

(ఎమ్) "వేతనము" అను పదపరిధిలో, ప్రయాణ బత్తెంగాని ఏదేని ప్రయాణ రాయితీ విలువగాని ఒక కార్మికుని నియామకుడు ఏదేని పింఛను లేక భవిష్య నిధికిగాను చెల్లించిన ఏదేని అభిదాయంగాని ఒక కార్మికుని ఉద్యోగ స్వభావమునుబట్టి అతడు చేయవలసిన ఏవేని ప్రత్యేక వ్యయములను భరించుటకై అతనికి చెల్లించు ఏదేని మొత్తంగాని కానట్టియు, డబ్బు రూపంలో అంచనా వేయు టకు వీలున్నట్టిదియు అయిన ఏదేని విశేషాధికారము, లేక మేలు చేరియుండును;

(యస్) "కార్మికుడు" అనగా (ఆకస్మిక స్వభావంగల ఉద్యోగం చేయు చున్న, లేక నియామకుని" వ్యాపారం లేక వర్తకం నిమిత్తం కాకుండ ఇతర విధంగా నియుక్తుడైన వ్యక్తికానట్టి) ఉద్యోగ ఒప్పందము (కాంట్రాక్టు) ఈ చట్టమునకు పూర్వం చేసికొనినదైనను తరువాత చేసికొనినదైనను సరే, అభివ్యక్త మైనదైనను, గర్భితమైనదైనను సరే వాగ్రూపమైనదైనను వ్రాతమూలకమైన దైనను సరే–

(i) ఒక రైల్వే యొక్క ఏదేని పరిపాలక జిల్లాలో లేక సబ్‌డివిజనల్ కార్యాలయంలో ఖాయంగా నియుక్తుడు కానట్టి, మరియు అనుసూచి 2లో నిర్దిష్ట పరచిన హోదాలో నియుక్తుడుకానట్టి, భారత రైల్వే చట్టము, 1890 యొక్క 3వ పరిచ్ఛేదంలో నిర్వచించినట్లు రైల్వే సేవకుడైనట్టి, లేక

---

×××ఖండము (జె) 1933 యొక్క చట్టము, 15వ పరిచ్ఛేదము 2 ద్వారా వదిలి వేయడమైనది.

(ii) అనుసూచి 2లో నిర్దిష్టపరచిన ఏదేని హోదాలో, నియుక్తుడైనట్టి,

వ్యక్తి అని అర్థం, కాని ఈ పదపరిధిలో, సంఘ సాయుధబలముల సభ్యుని హోదాలో పనిచేయుచున్న ఎవరేని వ్యక్తి చేరడు; కృతుడైన కార్మికుని గూర్చిన నిర్దేశమునందు, ఆ కార్మికుడు మరణించినయెడల, అతని ఆశ్రితులను లేక వారిలో ఎవరినైనను గూర్చిన నిర్దేశము చేరియుండును.

(2) ఒక స్థానిక ప్రాధికార సంస్థ యొక్క, లేక ప్రభుత్వము తరపున వ్యవహరించుచున్న ఏదేని శాఖ యొక్క అధికారములను వినియోగించుటను లేక కర్తవ్యములను నిర్వర్తించుటను, తద్విరుద్ధమైన ఉద్దేశ్యము గోచరించిననే తప్ప, ఈ చట్టము నిమిత్తం, అట్టి ప్రాధికారి సంస్థ, లేక శాఖ యొక్క వ్యాపారముగ లేక వర్తకముగ భావించవలెను.

(3) రాజ్య ప్రభుత్వం, సంకటకరమైన వృత్తి అని తాను అభిప్రాయ పడునట్టి ఏదేని వృత్తిలో నియుక్తులైన ఏదేని కోవకు చెందిన వ్యక్తులను అనుసూచి 2లో చేర్చు ఉద్దేశం తమకు కలదని రాజపత్రంలో అధిసూచన ద్వారా మూడు మాసములకు తక్కువ కాకుండ నోటీసు ఇచ్చి అటువంటి అధిసూచన ద్వారా వారిని అట్లు చేర్చవచ్చును, అటుపై, ఈ చట్టపు నిబంధనలు, రాజ్యంలోపల అట్టి కోవలకు చెందిన వ్యక్తులకు వర్తించును:

అయితే అట్లు చేర్చుటలో రాజ్య ప్రభుత్వం ఈ చట్టపు నిబంధనలు, నిర్దిష్ట కృతుల విషయంలో మాత్రమే అట్టి కోవలకు చెందిన వ్యక్తులకు వర్తించవలెనని ఆదేశించవచ్చును.

## అధ్యాయము 2

## కార్మికుల నష్టపరిహారము

3. (1) ఎవరేని కార్మికునికి అతని ఉద్యోగంమూలంగా మరియు అతని ఉద్యోగానుక్రమంలో సంభవించిన ఏదేని దుర్ఘటన వలన ఏదేని శారీరక క్షతి కలిగినచో, అతని నియామకుడు, ఈ అధ్యాయపు నిబంధనల ననుసరించి నష్ట పరిహారం చెల్లించుటకు బాధ్యుడైయుండును: నష్టపరిహారమునకు నియామకుని దాయిత్వము.

అయితే, ఈ క్రింద తెలిపిన క్షతుల విషయంలో నియామకుడు బాధ్యుడు కాడు:-

(ఎ) కార్మికునికి మూడు దినములకు మించిన కాలముపాటు పూర్తి, లేక పాక్షిక అశక్తత కలిగించని ఏదేని క్షతి;

(బి) ప్రత్యక్షముగ ఈ క్రింద తెలిపిన కారణముల వలన జరిగినదని చెప్పదగు దుర్ఘటన వలన కలిగినట్టి ప్రాణాంతకముగాని క్షతి:-

(i) ఆ సమయమున ఆ కార్మికుడు మద్యం, లేక మత్తు మందుల ప్రభావమునకు గురియై ఉన్నాడు; లేక

(ii) కార్మికులకు భద్రత చేకూర్చు నిమిత్తం అభివ్యక్తముగా ఇచ్చిన ఏదేని ఆదేశాన్ని, లేక అభివ్యక్తముగ రూపొందించిన నియమాన్ని ఆ కార్మికుడు కావాలని పాటించలేదు; లేక

(iii) కార్మికులకు భద్రతచేకూర్పు నిమిత్తం ఏర్పాటు చేసినదని తెలిసియుండియు ఏదేని రక్షణను, లేక ఇతర సాధనమును ఆ కార్మికుడు కావాలని తొలగించినాడు, లేక నిర్లక్ష్యం చేసినాడు.

(2) అనుసూచి 3 యొక్క భాగం "ఏ"లో నిర్దిష్టపరచిన ఏదేని ఉద్యోగంలో నియుక్తుడైన కార్మికుడు, ఆ ఉద్యోగానికి మాత్రమే ప్రత్యేకమైన వృత్తి జన్య రోగముగా ఆ అనుసూచిలోని ఆ భాగములో నిర్దిష్టపరచిన ఏదేని రోగమునకు గురియైనచో, లేక ఎవరేని కార్మికుడు ఒక నియామకుని సేవలో అనుసూచి 3 యొక్క భాగం "బి"లో నిర్దిష్టపరచిన ఏదేని ఉద్యోగంలో నిరంతరముగ ఆరు మాసములకు తక్కువకాని కాలావధి వరకు (ఈ కాలావధిలో అదే రకపు ఉద్యోగంలో ఎవరేని ఇతర నియామకుని క్రింద ఉన్న సేవా కాలం చేరదు) నియుక్తుడైయుండి ఆ నియామకుని సేవలో ఉండగా, ఆ ఉద్యోగానికి మాత్రమే ప్రత్యేకమైన వృత్తి జన్య రోగముగా ఆ అనుసూచిలోని ఆ భాగంలో నిర్దిష్టపరచిన ఏదేని రోగమునకు గురియైనచో, లేక ఎవరేని కార్మికుడు, అనుసూచి 3 యొక్క భాగం 'సి'లో నిర్దిష్టపరచిన ఏదేని ఉద్యోగంలో, అట్టి ఒక్కొక్క ఉద్యోగం విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టపరచునట్టి నిరంతర కాలావధి వరకు ఒక నియామకుని లేక ఒకరి కంటె ఎక్కువ మంది నియామకుల సేవలో ఉండగా, ఆ ఉద్యోగానికి మాత్రమే ప్రత్యేకమైన వృత్తి జన్య రోగముగా ఆ అనుసూచి యొక్క ఆ భాగములో నిర్దిష్టపరచిన ఏదేని రోగమునకు గురియైనచో, ఆ రోగమునకు గురియగుటను ఈ పరిచ్ఛేదపు భావపరిధిలో దుర్ఘటన వలన కలిగిన క్షతిగా భావించవలెను, తద్విరుద్ధముగా రుజువు చేయబడిననే తప్ప, ఆ ఉద్యోగం మూలంగా మరియు ఆ ఉద్యోగానుక్రమంలో ఆ దుర్ఘటన సంభవించినదని భావించవలెను:

అయితే,-

(ఎ) ఒక కార్మికుడు, అనుసూచి 3 యొక్క భాగం 'సి'లో నిర్దిష్ట పరచిన ఏదేని ఉద్యోగంలో ఒక నియామకుని లేక ఒకరికంటె ఎక్కువ మంది నియామకుల సేవలోఉండగా, ఆ ఉద్యోగం కొరకు ఈ ఉపపరిచ్ఛేదం క్రింద నిర్దిష్ట పరచిన కాలావధి కంటె తక్కువగు నిరంతర కాలావధిలో ఆ ఉద్యోగానికి మాత్రమే ప్రత్యేకమైన వృత్తి జన్య రోగముగా ఆ అనుసూచి యొక్క ఆ భాగంలో నిర్దిష్ట పరచిన రోగమునకు గురియైనాడని, మరియు

(బి) ఆ రోగము ఆ ఉద్యోగం మూలంగా మరియు ఆ ఉద్యోగాను క్రమంలో వచ్చినదని

రుజువుపరచినచో, అట్టి రోగమునకు గురియగుటను ఈ పరిచ్ఛేదపు భావపరిధిలో దుర్ఘటన వలన కలిగిన క్షతిగా భావించవలెను:

అంతేకాక, ఎవరేని కార్మికుడు అనుసూచి 3 యొక్క భాగం 'బి'లో నిర్దిష్టపరచిన ఏదేని ఉద్యోగంలో ఎవరేని నియామకుని క్రింద, లేక ఆ అనుసూచి యొక్క భాగం 'సి'లో నిర్దిష్టపరచిన ఏదేని ఉద్యోగంలో ఒక నియామకుని లేక ఒకటి కంటె ఎక్కువ మంది నియామకుల క్రింద ఆ ఉద్యోగమునకై ఈ ఉప పరిచ్ఛేదం క్రింద నిర్దిష్టపరచిన నిరంతర కాలావధి వరకు పనిచేసి, అట్టి పని మానివేసిన పిమ్మట, ఆ ఉద్యోగానికి మాత్రమే ప్రత్యేకమైన వృత్తి జన్య రోగముగ, సందర్భానుసారముగ, సదరు భాగం 'బి' లేక భాగం 'సి'లో నిర్దిష్టపరచిన ఏదేని

రోగమునకు గురి అయినాడనియు అట్టి రోగము ఆ ఉద్యోగంమూలంగ వచ్చిన దనియు రుజువుపరచినచో, ఆ రోగమునకు గురియగుటను, ఈ పరిచ్ఛేదపు భావపరిధిలో దుర్ఘటన వలన కలిగిన క్షతిగా భావించవలెను.

(2ఎ) అనుసూచి 3 యొక్క భాగం 'సి'లో నిర్దిష్టపరచిన ఏదేని ఉద్యోగంలో నియుక్తుడైన ఎవరేని కార్మికుడు, ఆ ఉద్యోగానికి మాత్రమే ప్రత్యేక మైన ఏదేని వృత్తి జన్య రోగమునకు గురియైనచో మరియు అట్లు గురియగుటను ఈ పరిచ్ఛేదపు భావపరిధిలో దుర్ఘటన వలన కలిగిన క్షతిగా భావించినచో మరియు అట్టి ఉద్యోగం ఒకరికంటె ఎక్కువ మంది నియామకుల క్రింద ఉండినచో అట్టి నియామకులందరును, ఆ పరిస్థితులలో న్యాయమని కమీషనరు భావించు నట్టి అనుపాతములో నష్టపరిహారము చెల్లించుటకు బాధ్యులైయుందురు.

(3) అనుసూచి 3 యొక్క భాగం "ఏ" మరియు భాగం "బి"లో నిర్దిష్ట పరిచిన ఉద్యోగాల విషయంలో రాజ్య ప్రభుత్వం మరియు ఆ అనుసూచి యొక్క భాగం "సి"లో నిర్దిష్టపరచిన ఉద్యోగాల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏదేని రకపు ఉద్యోగమును అనుసూచి 3 లో నిర్దిష్టపరచిన ఉద్యోగాలకు అదనంగా చేర్చు ఉద్దేశం తమకు కలదని రాజపత్రంలో అధిసూచన ద్వారా మూడు మాసములకు తక్కువ కాకుండ నోటీసు ఇచ్చి అటువంటి అధిసూచన ద్వారానే అట్లు చేర్చవచ్చును, మరియు అట్లు చేర్చిన ఉద్యోగాల విషయంలో, ఈ పరిచ్ఛేదం నిమిత్తం ఆయా ఉద్యోగాలకు మాత్రమే ప్రత్యేకమైన వృత్తి జన్య రోగములుగా భావించవలసిన రోగములను నిర్దిష్టపరచవలెను; మరియు అటుపై ఉపపరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలు, ఆ రోగములు ఆ ఉద్యోగాలకు మాత్రమే ప్రత్యేకమైన వృత్తి జన్య రోగములని ఈ చట్టము ద్వారా ప్రఖ్యానించబడియుండిన ఎట్లో అట్లే వర్తించవలెను.

(4) ఉపపరిచ్ఛేదము (2), (2ఎ) మరియు (3)ల ద్వారా నిబంధించి నట్లు తప్ప, ఏదేని రోగము విషయంలో ఎవరేని కార్మికునకు, ఆ రోగము అతని ఉద్యోగంమూలంగా మరియు అతని ఉద్యోగానుక్రమంలో సంభవించిన దుర్ఘటన వలన ప్రత్యక్షముగ కలిగిన నిర్దిష్ట క్షతివలన వచ్చినదని చెప్పదగిననే తప్ప, ఎట్టి నష్ట పరిహారమును చెల్లించరాదు.

(5) ఎవరేని కార్మికుడు, ఏదేని క్షతి విషయమున హాని పరిహారమునకై నియామకునిపై, లేక ఎవరేని ఇతర వ్యక్తిపై ఒక సివిలు న్యాయస్థానంలో దావా వేసినచో, ఇందులో నున్నదేదియు ఆ కార్మికునకు, అట్టి క్షతి విషయంలో నష్ట పరిహారమునకై ఎట్టి హక్కును గాని ఇచ్చునదిగా భావించరాదు, మరియు

(ఎ) ఏదేని క్షతి విషయమున ఒక కమీషనరు సమక్షమున నష్ట పరిహారమునకై కార్మికుడు క్లెయిము పెట్టుకొనినచో, లేక

(బి) ఈ చట్టపు నిబంధనల ననుసరించి ఏదేని క్షతి విషయమున నష్ట పరిహారం చెల్లింపు కొరకు ఏర్పాటు చేయుచు కార్మికునకు మరియు అతని నియా మకునికి మధ్య కరారు కుదిరినచో,

అట్టి క్షతి విషయమున ఆ కార్మికుడు ఏ న్యాయస్థానంలోను హాని పరిహారమునకై దావా వేయరాదు.

4· (1) ఈ చట్టపు నిబంధనలకు లోబడి నష్టపరిహార మొత్తము ఈ క్రింద తెలిపినట్లు ఉండవలెను, అదేదనగా:- నష్టపరిహారపు మొత్తము·

| | |
|---|---|
| (ఎ) ఆ క్షతి కారణముగ మరణము సంభవించినయెడల | మృత కార్మికుని నెలసరి వేతనంలో నలుబది శాతమునకు సమానమైన మొత్తమును సంబద్ధ కారణాంకముతో హెచ్చించిన మొత్తము లేక ఇరువది వేల రూపాయల మొత్తము, పై రెంటిలో ఏది ఎక్కువో అది, |
| (బి) ఆ క్షతి కారణముగ శాశ్వతమైన పూర్తి అశక్తత సంభవించినయెడల | మృత కార్మికుని నెలసరి వేతనములో ఏబది శాతమునకు సమానమైన మొత్తమును సంబద్ధ కారణాంకముతో హెచ్చించిన మొత్తము లేక ఇరువది నాలుగు వేల రూపాయల మొత్తము; పై రెంటిలో ఏది ఎక్కువో అది· |

విశదీకరణ I :- ఖండము (ఎ) మరియు ఖండము (బి)ల నిమిత్తం, కార్మికునికి సంబంధించి "సంబద్ధ కారణాంకము అనగా అనుసూచి 4 లోని మొదటి గడిలో నష్టపరిహారం చెల్లించవలసి ఉన్న తేదీకి అవ్యవహిత పూర్వం అతని కడపటి జన్మదినం నాటికి కార్మికునికి వయసు పూర్తి అయిన సంవత్సరములను నిర్దిష్ట పరచు నమోదుకు ఎదురుగా ఆ అనుసూచిలో రెండవ గడిలో నిర్దిష్టపరచిన కారణాంకం అని అర్థము;

విశదీకరణ II :- ఒక కార్మికుని నెలసరి వేతనం ఒక వేయి రూపాయలకు మించనిచో, ఖండము (ఎ) మరియు ఖండము (బి)ల నిమిత్తం అతని నెలసరి వేతనం ఒక వేయి రూపాయలని మాత్రమే భావించవలెను·

| | |
|---|---|
| (సి) ఆ క్షతి కారణముగ శాశ్వతమైన పాక్షిక అశక్తత కలిగినయెడల | (i) అనుసూచి I యొక్క భాగం 2 లో నిర్దిష్ట పరిచిన క్షతి విషయంలో శాశ్వతమైన పూర్తి అశక్తత కొరకు చెల్లింపదగియుండెడి నష్ట పరిహారములో ఆ క్షతి కారణముగ కోల్పోయిన సంపాదన సామర్థ్యపు శాతముగా అందు నిర్దిష్ట పరచిన శాతము, మరియు<br>(ii) అనుసూచి I లో నిర్దిష్టపరచని క్షతి విషయంలో, శాశ్వతమైన పూర్తి అశక్తత కొరకు చెల్లింపదగియుండెడి నష్టపరిహారములో ఆ క్షతి కారణముగ శాశ్వతముగా కోల్పోయిన (అర్హుడైన వైద్యుడు నిర్ధారణ చేసినట్లు) సంపాదన సామర్థ్యపు అనుపాతములో నుండునట్టి శాతము; |

విశదీకరణ I:- ఒకే దుర్ఘటన వలన ఒకటి కంటె ఎక్కువ క్షతులు కలిగిన యెడల ఈ శీర్షిక క్రింద చెల్లించదగు నష్టపరిహార మొత్తము ఆ క్షతులన్నింటి వెరశి మొత్తమై ఉండును· కాని ఏ సందర్భంలోను అది ఆ క్షతుల కారణంగ శాశ్వతమైన అశక్తత కలిగినచో చెల్లింపదగియుండెడి మొత్తమునకు మించరాదు;

విశదీకరణ 2:- ఉపఖండము (ii) నిమిత్తం కోల్పోయిన సంపాదన సామర్థ్యమును నిర్ధారణ చేయుటలో అర్హుడైన వైద్యుడు అనుసూచి I లో నిర్దిష్ట పరచిన వివిధ క్షతుల విషయంలో కోల్పోయిన సంపాదన సామర్థ్యపు శాతములను దృష్టియందుంచుకొనవలెను.

| | |
|---|---|
| (డి) ఆ క్షతి కారణంగ తాత్కాలిక మైన పూర్తి అశక్తత గాని పాక్షిక అశక్తతగాని కలిగినయెడల. | కార్మికుని నెలసరి వేతనంలో ఇరువది ఐదు శాతమునకు సమానమైన పైకం అర్థమాస వారి చెల్లింపుగ ఉపపరిచ్ఛేదం (2) యొక్క నిబంధనల ప్రకారం చెల్లించవలెను. |

(2) ఉపపరిచ్ఛేదం (1) లోని ఖండం (డి)లో నిర్దేశించిన అర్థమాస వారి చెల్లింపు-

(i) అశక్తత ఇరువది ఎనిమిది దినములు లేక అంతకుమించిన కాలావధి వరకు ఉన్నయెడల, అట్టి అశక్తత కలిగిన తేదీ నుండి లేక

(ii) అశక్తత ఇరువది ఎనిమిది దినముల కంటె తక్కువ కాలావధి వరకు ఉన్నయెడల, అట్టి అశక్తత కలిగిన తేదీ నుండి మూడు దినముల నిరీక్షణ కాలావధి గడచిన పిమ్మట

పదహారవ దినమున చెల్లించవలెను; అటు తరువాత అశక్తత ఉన్న కాలావధిలో లేక అయిదు సంవత్సరముల కాలావధిలో ఇందులో ఏది తక్కువ కాలమో ఆ కాలావధిలో ప్రతి అర్థ-మాసం చెల్లించవలెను,

అయితే,

(ఎ) కార్మికుడు హక్కు కలిగియున్న ఏదేని ఏకరాశి మొత్తమును గాని మొట్టమొదటి అర్థ-మాసిక చెల్లింపునుగాని పొందుటకు పూర్వం ఆ కార్మికుడు అశక్తత ఉన్న కాలావధిలో నష్టపరిహారంగా నియామకుని నుండి పొందియున్న ఏదేని చెల్లింపును లేక బత్తెము మొత్తమును సందర్భానుసారంగా, అట్టి ఏకరాశి మొత్తం నుండి లేక అర్థ-మాసిక చెల్లింపుల నుండి మినహాయించుకొనవలెను; మరియు

(బి) ఏ సందర్భంలోను అర్థ-మాసిక చెల్లింపు ఏదియు ఆ దుర్ఘటన జరుగుటకు పూర్వం ఉండిన కార్మికుని నెలసరి వేతనంలో సగం మొత్తం ఆ దుర్ఘటన జరిగిన పిమ్మట ఆ కార్మికుడు సంపాదించుకున్న నెలసరి వేతనంలో సగం మొత్తం కంటె మించియుండినచో, అట్లు మించిన మొత్తం కంటె మించరాదు.

విశదీకరణ:- కార్మికుడు తన వైద్య చికిత్సకుగాను నియామకుని నుండి పొందిన ఏదేని చెల్లింపును లేక బత్తెమును, వినాయింపులోని ఖండము (ఏ) యొక్క భావపరిధిలో నష్టపరిహారముగా అతడు పొందిన చెల్లింపు లేక బత్తెమైనట్లు భావించరాదు.

(2) ఏదేని అర్థ-మాసిక చెల్లింపు చేయవలసిన తేదీకి పూర్వము అశక్తత లేకుండ పోయిన యెడల, ఆ అర్థ-మాసం విషయంలో, అతడు ఎంత కాలావధి పాటు అతడు అశక్తుడై ఉండెనో దానికి అనుపాతికమైన పైకం చెల్లించదగి యుండును.

4-ఎ. (1) 4వ పరిచ్ఛేదం క్రింద నష్టపరిహారమును అది చెల్లించదగినదైన వెంటనే, చెల్లించవలెను. నష్టపరిహారం చెల్లించదగినప్పు డు చెల్లించ వలసియుండుట మరియు చెల్లించ నందుకు శాస్తి.

(2) క్లెయిము చేయబడిన మేరకు నష్టపరిహారపు బాధ్యతను నియామకుడు అంగీకరించని సందర్భములలో, అతడు ఎంతమేరకు బాధ్యతను అంగీకరించునో అంతమేరకు తాత్కాలిక చెల్లింపు చేయవలసియుండును, మరియు అట్టి చెల్లింపు మొత్తము, ఏదేని అదనపు క్లెయిము చేయుటకు కార్మికునకు గల హక్కుకు భంగము లేకుండ, సందర్భానుసారముగ, కమీషనరు వద్ద డిపాజిటు చేయవలెను, లేక కార్మికునకు చెల్లించవలెను.

(3) ఎవరేని నియామకుడు ఈ చట్టం క్రింద చెల్లించవలసిన నష్ట పరిహారమును అది చెల్లింపబడదగినదైన తేదీ నుండి ఒక మాసం లోపల చెల్లించకున్నయెడల, బకాయీ మొత్తమునకు అదనముగ, చెల్లింపదగిన మొత్తముపై సంవత్సరమునకు ఆరు శాతం రేటు చొప్పున సామాన్య వడ్డీ మరియు అట్టి ఆలస్యమునకు న్యాయోచితమైన కారణమేదియు లేదని కమీషనరు అభిప్రాయ పడినచో, అట్టి మొత్తములో ఏబది శాతమునకు మించకుండ అదనపు పైకమును, శాస్తిగా ఆ నియామకుని నుండి వసూలు చేయవలెనని కమీషనరు ఆదేశించవచ్చును.

5. ఈ చట్టంలోను ఈ చట్ట ప్రయోజనముల కొరకు "నెలసరి వేతనము" అనగా, (ఆ వేతనము ఒక మాసం కాలావధికి చెల్లింపదగినదైనను ఏదేని ఇతర కాలావధికి చెల్లింపదగినదైనను లేక మాత్రానుపాత రేట్ల చొప్పున చెల్లింప దగినదైనను) ఒక మాసపు సేవ కొరకు చెల్లింపదగినదిగా భావింపబడి ఈ క్రింది విధముగా లెక్కకట్టిన వేతన మొత్తం అని అర్థము, అదేదనగా:- వేతనమును లెక్కకట్టు పద్ధతి.

(ఎ) ఆ దుర్ఘటనకు అవ్యవహితపూర్వము పండ్రెండు మాసములకు తక్కువకాని నిరంతర కాలావధిపాటు ఆ కార్మికుడు, నష్టపరిహారం చెల్లించవలసిన బాధ్యతగల నియామకుని సేవలో ఉన్నయెడల, ఆ కార్మికుని నెలసరి వేతనం ఆ కాలావధిలోని కడపటి పండ్రెండు మాసములలో అతనికి నియామకుడు చెల్లింపవలసిన మొత్తం వేతనాలలో పండ్రెండింట ఒక వంతు అయియుండును;

(బి) ఆ కార్మికునికి, నష్టపరిహారం చెల్లించవలసిన బాధ్యతగల నియామకుని సేవలో ఉండినట్టి, ఆ దుర్ఘటనకు అవ్యవహితపూర్వపు నిరంతర సేవా కాలావధి మొత్తము, ఒక మాసము కంటె తక్కువ ఉండినయెడల, ఆ కార్మికుని నెలసరి వేతనం, ఆ దుర్ఘటనకు అవ్యవహిత పూర్వం పండ్రెండు మాసముల కాలావధిలో అదే నియామకుడు అదే పనిపై నియమించిన ఎవరేని కార్మికుడు లేక అట్టి కార్మికుడెవరు గాని అట్లు నియమించబడనిచో, అదే ప్రాంతంలో అటువంటి పనిపై నియమించబడిన ఎవరేని కార్మికుడు సంపాదించుచుండిన సగటు నెలసరి మొత్తం అయియుండును;

(సి) అవసరమైన సమాచారం లేనందున ఖండం (బి) క్రింద నెలసరి వేతనం లెక్కకట్టుట సాధ్యం కానటువంటి సందర్భములతోసహా ఇతర సందర్భములలో నెలసరి వేతనం, నష్టపరిహారం చెల్లించవలసిన బాధ్యతగల నియామకుని నుండి ఆ దుర్ఘటనకు అవ్యవహితపూర్వం కడపటి నిరంతర సేవా కాలావధి విషయమున సంపాదించిన మొత్తం వేతనమును అట్టి కాలావధిలోని దినముల సంఖ్యతో భాగింపగా వచ్చిన దానికి ముప్పది రెట్లుండవలెను.

<u>విశదీకరణ</u>:- పదునాలుగు దినములకు మించి పనికి గైరు హాజరు కాకుండ ఉన్నట్టి సేవా కాలావధిని ఈ పరిచ్ఛేదం నిమిత్తం నిరంతరమైనదిగా భావించవలెను.

పునర్విలోకన. 6. (1) పక్షకారులు చేసుకొనిన కరారు ననుసరించిగాని కమీషనరు ఉత్తరువు ననుసరించిగాని ఈ చట్టం క్రింద చెల్లింపదగు ఏదేని అర్ధ-మాసిక చెల్లింపును, కార్మికుని పరిస్థితిలో మార్పు వచ్చినదని ఒక అర్హుడైన వైద్యుడు ఇచ్చిన ధ్రువపత్రమును జతపరచుచు నియామకుడు గాని, కార్మికుడు గాని దరఖాస్తు పెట్టుకొనిన మీదట, లేక ఈ చట్టము క్రింద చేయబడిన నియమములకు లోబడి అట్టి ధ్రువపత్రం లేకుండ దరఖాస్తు పెట్టుకొనబడిన మీదట, కమీషనరు పునర్విలోకనను చేయవచ్చును.

(2) ఏదేని అర్ధ-మాసిక చెల్లింపును ఈ పరిచ్ఛేదం క్రింద పునర్విలోకనముచేసిన మీదట ఈ చట్టపు నిబంధనలకు లోబడి, కొనసాగించవచ్చును, పెంచవచ్చును, తగ్గించవచ్చును, లేక సమాప్తం చేయవచ్చును. లేక ఆ దుర్ఘటన వలన శాశ్వతమైన అశక్తత కలిగినట్లు కనుగొనబడినచో, ఆ కార్మికుడు అదివరకే అర్ధ-మాసిక చెల్లింపుల రూపంలో పొందిన ఏదేని మొత్తాన్ని పట్టుకొని అతడు హక్కు కలిగియున్న ఏకరాశి మొత్తమునకు మార్చవచ్చును.

అర్ధ-మాసిక చెల్లింపులను ఏకరాశి మొత్తముగ మార్చుట. 7. అర్ధమాసిక చెల్లింపులు పొందుటకు గల ఏదేని హక్కును, పక్షకారులు చేసికొనిన కరారు ద్వారా, లేక పక్షకారుల మధ్య కరారు కుదరనిచో మరియు ఆ చెల్లింపులు ఆరు మాసములకు తక్కువ కాని కాలముపాటు కొనసాగినచో ఇరు పక్షములలో ఎవరైనను కమీషనరుకు ఆ దరఖాస్తు పెట్టుకొనిన మీదట సందర్భాను సారముగ, పక్షకారులు కరారు చేసికొనినట్టి లేక కమీషనరు నిర్ధారణ చేసినట్టి ఏకరాశి మొత్తం చెల్లించి విమోచన చేయవచ్చును.

నష్టపరిహారము యొక్క పంపిణీ. 8. (1) క్షతివలన మరణించిన ఎవరేని కార్మికుని విషయంలో నష్ట పరిహారపు చెల్లింపు ఏదియు, మరియు ఒక స్త్రీకి గాని శాసనిక నిరర్హతకు లోనైన వ్యక్తికి గాని నష్టపరిహారముగ ఏకరాశి మొత్తపు చెల్లింపు ఏదియు కమీషనరు వద్ద డిపాజిటు చేయుట ద్వారా తప్ప ఇతర విధముగ చేయరాదు, మరియు ఎవరేని నియామకుడు నేరుగా చేసిన అట్టి చెల్లింపు ఏదియు నష్ట పరిహారపు చెల్లింపుగా భావింపబడరాదు.

అయితే, మృత కార్మికుని విషయంలో నియామకుడు నష్టపరిహారం బాబతున ఎవరేని ఆశ్రితునికి వెరశి ఒక వంద రూపాయలకు మించకుండ అడ్వాన్సులు ఇవ్వవచ్చును, మరియు ఆ ఆశ్రితునికి చెల్లించదగిన నష్టపరిహారము నకు మించకుండునట్టి వెరశి మొత్తాలను కమీషనరు అట్టి నష్టపరిహారము నుండి పట్టుకొని తిరిగి ఆ నియామకునికి చెల్లించవలెను.

(2) నష్టపరిహారముగ చెల్లింపదగిన, పది రూపాయలకు మించని ఏదేని ఇతర మొత్తమును దానికి హక్కుదారైన వ్యక్తి కొరకు కమీషనరు వద్ద డిపాజిటు చేయవచ్చును.

(3) కమీషనరు ఇచ్చిన రసీదు అతని వద్ద డిపాజిటు చేయబడిన ఏదేని నష్టపరిహారము విషయమున, పర్యాప్తమైన ఉన్మోచన అగును.

(4) ఒక మృత కార్మికుని విషయములో నష్టపరిహారముగా ఉపపరిచ్ఛేదం (1) క్రింద ఏదేని డబ్బు డిపాజిటు చేయబడిన మీదట, కమీషనరు, దాని నుండి

ఏబది రూపాయలకు మించకుండ ఆ కార్మికుని అంత్యక్రియలకు వాస్తవముగా అయిన ఖర్చులను పట్టుకొని దానిని అట్టి ఖర్చులు పెట్టిన వ్యక్తికి చెల్లించవలెను, మరియు తాను సబబని భావించినచో ఆ నష్టపరిహారము యొక్క పంపిణీని నిర్ధారణ చేయుటకై తాను నియతము చేయు తేదీన తన సమక్షమున హాజరు కావలెనని ఆశ్రితులను ఆదేశించుచు, తాను సబబని తలచు రీతిగా ఒక నోటీసును ప్రచురింప జేయవలెను, లేక ప్రతియొక ఆశ్రితునిపై తామీలు చేయించవలెను. తాను ఆవశ్యక మని తలచు పరిశీలన జరిపిన మీదట ఆశ్రితులెవరు లేరని కమీషనరు అభిప్రాయ పడినచో అతడు ఆ మిగిలిన డబ్బును దానిని చెల్లించిన నియామకునికి వాపసు చెల్లించవలెను, నియామకుడు దరఖాస్తు పెట్టుకొనిన మీదట కమీషనరు, చేసిన పంపిణీ వివరములను తెలుపు ఒక వివరణను ఈయవలెను.

(5) ఒక మృత కార్మికుని విషయమున డిపాజిటు అయిన నష్టపరిహార మును, ఉపపరిచ్ఛేదం (4) క్రింద ఏదేని బట్టుకొనినచో దానికి లోబరచి మృత కార్మికుని ఆశ్రితుల మధ్య, లేక వారిలో ఎవరి మధ్యనైనను, కమీషనరు సబబని తలచునట్టి అనుపాతములో కేటాయించవలెను, లేక కమీషనరు వివేచనానుసారం ఎవరేని ఒకే ఆశ్రితునికి కేటాయించవచ్చును.

(6) కమీషనరు వద్ద డిపాజిటు చేసిన ఏదేని నష్టపరిహారము ఎవరేని వ్యక్తికి చెల్లించవలసినయెడల, కమీషనరు, ఆ నష్టపరిహారము ఎవరికి చెల్లించ వలెనో ఆ వ్యక్తి ఒక స్త్రీ లేక శాసనిక నిరర్హతకులోనైన వ్యక్తికానిచో, ఆ డబ్బును దానికి హక్కుదారైన వ్యక్తికి చెల్లించవలెను మరియు ఇతర సందర్భము లలో ఆ డబ్బుకు హక్కుదారైన వ్యక్తికి చెల్లించవచ్చును.

(7) కమీషనరు వద్ద డిపాజిటు చేసిన ఏదేని ఏకరాశి మొత్తం ఒక స్త్రీకి గాని, శాసనిక నిరర్హతకులోనైన వ్యక్తికి గాని చెల్లింపవలసియున్నయెడల, అట్టి మొత్తమును ఆ స్త్రీయొక్క, లేక నిరర్హతకులోనైయున్న కాలావధిలో అట్టి వ్యక్తి యొక్క మేలు కొరకు కమీషనరు ఆదేశించు రీతిగా పెట్టుబడి పెట్టవలెను, మరియు వినియోగించవలెను, లేక అన్యథా ఉపయోగించవలెను మరియు ఏదేని అర్ధ-మాసిక చెల్లింపు శాసనిక నిరర్హతకులోనైన ఒక వ్యక్తికి చేయవలసియున్నయెడల, కమీషనరు, తనంతతానుగాని తనకు ఈ విషయమున దరఖాస్తు పెట్టుకొనబడిన మీదట గాని, ఆ చెల్లింపు ఆ నిరర్హత ఉండు కాలావధిలో కార్మికుని ఎవరేని ఆశ్రితునికి గాని ఆ కార్మికుని శ్రేయమునకై పాటుపడుటకు మిక్కిలి తగినవాడని కమీషనరు భావించునట్టి ఎవరేని ఇతర వ్యక్తికి గాని చేయవలెనని ఉత్తరువు చేయవచ్చును.

(8) నష్టపరిహారముగ చెల్లించబడిన ఏదేని డబ్బు యొక్క పంపిణీని గూర్చి, లేక ఎవరేని అట్టి ఆశ్రితునికి చెల్లింపదగిన ఏదేని డబ్బును పెట్టుబడి పెట్టవలసిన, వినియోగించవలసిన, లేక అన్యథా ఉపయోగించబడవలసిన రీతిని గూర్చి కమీషనరు చేసిన ఉత్తరువును, తండ్రిగాని, తల్లిగాని పిల్లలను నిర్లక్ష్యం చేసిన కారణమున, లేక ఎవరేని ఆశ్రితుని పరిస్థితులలో మార్పువచ్చిన కారణమున, లేక ఏదేని చాలినంత ఇతర కారణమున మార్చవలెనని, తనకు దరఖాస్తు పెట్టుకొనబడిన మీదట గాని అన్యథా గాని కమీషనరు తృప్తిచెందినచో కమీషనరు ఆ ఉత్తరువును మార్చుచు, ఆ కేసు పరిస్థితులలో న్యాయమైనదని తనకు తోచునట్టి ఉత్తరువులు చేయవచ్చును:

అయితే, ఏ వ్యక్తికైనను ప్రతికూలమగు అట్టి ఉత్తరువేదియు అది ఎందుకు చేయకూడదో సంజాయిషీ ఇచ్చుకొనుటకు, ఆ వ్యక్తికి ఒక అవకాశ మిచ్చిననే తప్ప చేయరాదు, లేక ఎవరేని ఆశ్రితునికి ఇదివరకే చెల్లించిన ఏదేని సైకమును అతడు తిరిగి చెల్లించవలసియుండు ఏదేని సందర్భంలో అట్టి ఉత్తరు వేదియు చేయరాదు.

(9) ఏ వ్యక్తికైనను నష్టపరిహారపు చెల్లింపు, కపటము, ప్రతి రూపణము, లేక ఇతర అనుచిత పద్ధతుల ద్వారా పొందబడినదను కారణమున కమీషనరు, ఉపపరిచ్ఛేదం (8) క్రింద ఏదేని ఉత్తరువును మార్చునెడల, అట్టి వ్యక్తికి లేక అతని కొరకు అట్లు చెల్లించిన ఏదేని మొత్తమును ఇందు ఇటు పిమ్మట 31వ పరిచ్ఛేదంలో నిబంధించిన రీతిగా వసూలు చేయవలెను.

నష్టపరిహారమును హస్తాంతరణకు, జప్తుకు లేక ప్రభారమునకు గురిచేయరాదు.

9. ఈ చట్టము ద్వారా నిబంధింపబడినట్లు తప్ప, ఈ చట్టము క్రింద చెల్లింపదగు ఏకరాశి మొత్తం గాని అర్ధ-మాసిక చెల్లింపుగాని ఏ విధంగాను హస్తాంతరణకు లేక ప్రభారమునకు గురిచేయుటకు వీలుకాజాలదు, లేక జప్తుకు లోనుకారాదు లేక శాసనవర్తనము ద్వారా కార్మికునికి తప్ప ఏ ఇతర వ్యక్తికిని సంక్రమించదు మరియు ఆ దానికై ఏదేని ఇతర క్లెయిమును ముజరా పెట్టరాదు.

నోటీసు మరియు క్లెయిము.

10. (1) దుర్ఘటన జరిగిన తరువాత ఆచరణీయమైనంత త్వరగా ఆ దుర్ఘటనను గూర్చి నోటీసు ఇందు ఇటు పిమ్మట నిబంధించిన రీతిగా ఇచ్చిననే తప్ప, మరియు దుర్ఘటన జరిగిన రెండు సంవత్సరముల లోపల లేక మరణము సంభవించినయెడల, మరణించిన తేదీ నుండి రెండు సంవత్సరములలోపల కమీషనరు సమక్షమున క్లెయిము చేసిననే తప్ప, కమీషనరు నష్టపరిహారమునకై ఎట్టి క్లెయిమును గాని గ్రహించరాదు:

అయితే, ఆ దుర్ఘటన 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) లోని నిబంధనలు వర్తించెడి రోగమునకు గురియగుట అయినయెడల ఆ రోగము వలన కలిగిన అశక్తత పరిణామముగ ఆ కార్మికుడు ఏ కాలావధిలో పనికి నిరంతరముగా గైరు హాజరు అయినాడో ఆ కాలావధి యొక్క మొదటి దినమున ఆ దుర్ఘటన జరిగినట్లు భావించవలెను:

అంతేకాక, అట్టి ఏదేని రోగమునకు గురియైనందువలన పాక్షిక అశక్తత కలిగి, కార్మికుడు పనికి గైరుహాజరు కావలసిన తప్పనిసరి పరిస్థితి లేకుండిన యెడల రెండు సంవత్సరముల కాలావధిని కార్మికుడు నియామకునికి ఆ అశక్తతను గూర్చి నోటీసు ఇచ్చిన దినము నుండి లెక్కించవలెను:

అంతేకాక, ఎవరేని కార్మికుడు, ఏదేని ఉద్యోగములో, దాని విషయమున 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద నిర్దిష్టపరచిన నిరంతర కాలావధిపాటు నియుక్తుడైయుండి ఆ ఉద్యోగం మానుటయు అట్టి ఉద్యోగం మానిన రెండు సంవత్సరముల లోపల ఆ ఉద్యోగమునకు మాత్రమే ప్రత్యేకమైన ఏదేని వృత్తి జన్యరోగ లక్షణములు అతనియందు కనుపించుటయు జరిగినచో, ఆ లక్షణములు మొట్టమొదట కనుపించిన దినమున ఆ దుర్ఘటన జరిగినట్లు భావించవలెను:

అంతేకాక, ఈ క్రింది పరిస్థితులలో, నోటీసు ఇవ్వకుండుట, నోటీసులో ఏదేని లోపం లేక క్రమరాహిత్యం ఉండుట ఏదేని క్లెయిమును గ్రహించుటకు ఆటంకముకాదు, ఆ పరిస్థితులేవనగా:-

(ఎ) నియామకుని ఆవరణలోగాని దుర్ఘటన సమయమున కార్మికుడు నియామకుని యొక్క, లేక అతడు నియమించిన ఎవరేని వ్యక్తి యొక్క నియంత్రణలో పనిచేయుచుండిన ఏదేని స్థలములోగాని జరిగిన దుర్ఘటన కారణముగ కార్మికుడు అట్టి ఆవరణలోనే లేక స్థలములోనే, లేక ఆ నియామకునికి చెందిన ఏదేని ఆవరణలో మరణించినపుడు లేక ఆ దుర్ఘటన జరిగిన ఆవరణ లేక స్థలము యొక్క పరిసరమును వదలి వెళ్ళకుండనే మరణించినపుడు, అట్టి మరణము విషయమున ఆ క్లెయిము పెట్టుకొనబడినచో, లేక

(బి) నియామకునికి, లేక అనేక నియామకులలో ఒకరికి లేక క్షతుడైన కార్మికుడు నియుక్తుడైయుండిన వ్యాపారము, లేక వర్తకము యొక్క ఏదేని శాఖ నిర్వహణకై (మేనేజిమెంటుకై) నియామకునికి బాధ్యతయున్నట్టి ఎవరేని వ్యక్తికి దుర్ఘటనను గూర్చి ఏదేని ఇతర వనరు నుండి అది జరిగిన సమయమునే దాదాపు ఆ సమయముననే తెలిసియుండినచో:

అంతేకాక, ఏ కేసులోనైనను ఈ ఉపపరిచ్ఛేదములో నిబంధించినట్లు తగు సమయంలో నోటీసు ఇవ్వబడనప్పటికిని, లేక క్లెయిము పెట్టుకొనబడనప్పటికిని సందర్భానుసారముగ అట్టి నోటీసు ఇవ్వకపోవుట, లేక క్లెయిము పెట్టుకొనకుండుట చాలినంత కారణము వలన జరిగినదని కమీషనరు అభిప్రాయపడినచో, కమీషనరు, నష్టపరిహారమునకైన ఏదేని క్లెయిమును గ్రహించి నిర్ణయము నొసగవచ్చును.

(2) అట్టి ప్రతి నోటీసులో క్షతుని పేరు మరియు చిరునామా తెలుపవలెను, క్షతికి కారణము, ఆ దుర్ఘటన జరిగిన తేదీ మామూలు భాషలో తెలుపవలెను; మరియు అట్టి నోటీసును నియామకునిపై అనేక మంది నియామకులలో ఏ ఒకరిపైనైనను, లేక క్షతుడైన కార్మికుడు నియుక్తుడైయున్నట్టి వ్యాపారము, లేక వర్తకము యొక్క ఏదేని శాఖ నిర్వహణకై నియామకునికి బాధ్యుడైయున్నట్టి ఎవరేని వ్యక్తిపై తామీలు చేయవలెను.

(3) కార్మికులు నియుక్తులైయున్నట్టి తమ ఆవరణలో ఏదేని విహిత కోవకుచెందిన నియామకుడు, విహిత ప్రరూపంలో ఒక నోటీసు పుస్తకమును ఉంచవలెను. అది, ఆ ఆవరణలో నియుక్తుడైయుండి క్షతుడైన ఎవరేని కార్మికునికి, లేక అతని తరఫున సద్భావంతో వ్యవహరించు ఎవరేని వ్యక్తికి యుక్తమైన అన్ని వేళలందు సులభముగా అందుబాటులో ఉండవలెను.

(4) ఈ పరిచ్ఛేదం క్రింద నోటీసు ఎవరిపై తామీలు చేయవలెనో ఆ వ్యక్తి నివాసమునందు, లేక కార్యాలయములో లేక వర్తక స్థానములో అందజేయుట ద్వారా గాని లేక ఆ చిరునామాకు రిజిస్ట్రీకృత తపాలాలో పంపుట ద్వారా గాని లేక ఒక నోటీసు పుస్తకము నిర్వహించబడుచున్నయెడల, ఆనోటీసు పుస్తకములో నమోదు చేయుట ద్వారా గాని తామీలు చేయవచ్చును.

ప్రాణాంతకమైన దుర్ఘటనలను గురించి నియామకుల నుండి వివరణలను కోరు అధికారము.

10-ఎ. (1) ఎవరేని కార్మికుడు అతని ఉద్యోగం మూలంగా మరియు అట్టి ఉద్యోగానుక్రమములో సంభవించిన ఏదేని దుర్ఘటన వలన మరణించినాడని ఏ వనరు నుండియైనను కమీషనరుకు సమాచారం అందినయెడల, అతడు, ఆ కార్మికుని నియామకునికి రిజిస్ట్రీకృత తపాలాలో ఒక నోటీసు పంపి ఆ కార్మికుడు మరణించిన పరిస్థితులను తెలుపుమను ఆ నియామకుని అభిప్రాయంలో అతడు ఆ మరణము బాబతున నష్టపరిహారమును డిపాజిటు చేయవలసియుండునా లేదా అనునది

తెలుపుచు విహిత ప్రరూపములో ఒక వివరణను, ఆ నోటీసు అందిన ముప్పది దినములలోపల సమర్పించవలసినదిగా అతనిని కోరవచ్చును.

(2) తాను నష్టపరిహారం డిపాజిటు చేయవలసియుండునని ఆ నియామకుడు అభిప్రాయపడినచో, అతడు, ఆ నోటీసు తామీలు చేయబడిన ముప్పది దినములలోపల అట్లు డిపాజిటు చేయవలెను.

(3) నష్టపరిహారము డిపాజిటు చేయవలసిన బాధ్యత తనకు లేదని నియామకుడు అభిప్రాయపడినచో అతడు, ఏ ఆధారములపై తనకు అట్టి బాధ్యత లేదనుచున్నాడో అతని వివరణలో తెలుపవలెను.

(4) నియామకుడు అట్లు తనకు బాధ్యత లేదనినయెడల కమీషనరు, తాను సబబని తలచునట్టి పరిశీలన జరిపిన పిమ్మట, నష్టపరిహారమునకై మృత కార్మికుని ఆశ్రితులు క్లెయిము పెట్టుకొనవచ్చునని ఆ ఆశ్రితులలో ఎవరికైనను తెలియజేయవచ్చును మరియు వారికి తాను సబబని తలచునట్టి ఇతర సమాచారమును కూడ ఇవ్వవచ్చును.

ప్రాణాంతకమైన దుర్ఘటనలను గూర్చియు తీవ్రమైన శారీరక క్షతులను గూర్చియు రిపోర్టులు.

10బి. (1) ఎవరేని నియామకుని ఆవరణలో ఏదేని మరణము లేక తీవ్రమైన శారీరక క్షతి సంభవించినపుడు తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనాను సారం ఆ దుర్ఘటనను గూర్చి ఆ నియామకుడుగాని అతని తరఫున మరెవరైనను గాని ఎవరేని ప్రాధికారికి నోటీసు ఈయవలసియున్నయెడల ఆ నోటీసు ఈయవలసిన వ్యక్తి, మరణము సంభవించిన లేక తీవ్రమైన శారీరక క్షతి కలిగిన ఏడు దినముల లోపల, ఆ మరణము, లేక తీవ్రమైన శారీరక క్షతి ఏ పరిస్థితులలో కలిగినదో తెలుపుచు ఒక రిపోర్టును కమీషనరుకు పంపవలెను.

అయితే, ఆ నోటీసు ఈయవలసిన వ్యక్తి, అట్టి రిపోర్టును కమీషనరుకు పంపుటకు బదులుగా, అతడు ఎవరికి నోటీసు ఈయవలసియున్నదో ఆ ప్రాధికారికి పంపవలెనని రాజ్య ప్రభుత్వం విహితపరచినయెడల అతడు అట్టి రిపోర్టును అట్లు ఆ ప్రాధికారికి పంపవచ్చును.

<u>విశదీకరణ</u>:- "తీవ్రమైన శారీరక క్షతి" అనగా ఏదేని అవయవమును శాశ్వతంగా ఉపయోగము లేకుండ చేయునట్టి, లేక బహుశ: చేయగల, లేక ఏదేని అవయవమునకు శాశ్వతముగా క్షతి కలిగించునట్టి లేక బహుశ: కలిగించగల, లేక దృష్టిని లేక శ్రవణ శక్తిని శాశ్వతంగా పోగొట్టు, లేక బహుశ: పోగొట్టగల, లేక దృష్టికి లేక శ్రవణ శక్తికి శాశ్వత క్షతి కలిగించు లేక బహుశ: కలిగించగల లేక ఏదేని అవయవమును విరుగగొట్టు లేక బహుశ: విరుగగొట్టగల లేక క్షతుడైన వ్యక్తి ఇరువది దినములకు మించిన కాలావధి వరకు పనికి హాజరగుటకు వీలు లేకుండ చేయు, లేక బహుశ: చేయగల ఏదేని క్షతి అని అర్థము.

(2) రాజ్య ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా, ఉపపరిచ్ఛేదం (1) యొక్క నిబంధనలకు ఆ ఉపపరిచ్ఛేదం పరిధిలోనికి రానట్టి ఏదేని వర్గపు ఆవరణలకు విస్తరింపజేయవచ్చును, మరియు అట్టి అధిసూచన ద్వారా, ఏ వ్యక్తులు అట్టి రిపోర్టును కమీషనరుకు పంపవలెనో నిర్దిష్టపరచవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, ఉద్యోగుల రాజ్య భీమా చట్టము,
1948 లోని 34. 1948 వర్తించు ఫ్యాక్టరీలకు వర్తించదు.

11. (1) ఎవరేని కార్మికుడు ఏదేని దుర్ఘటనను గూర్చి నోటీసు ఇచ్చిన యెడల, ఆ నోటీసు ఎప్పుడు తామీలు చేయబడినదో అప్పటి నుండి మూడు దినములు గడచుటకు పూర్వం నియామకుడు, ఆ కార్మికుణ్ణి ఒక అర్హుడైన వైద్యునిచే ఉచితంగా పరీక్ష చేయించజూపినచో, ఆ కార్మికుడు, అట్టి పరీక్ష కొరకు వెళ్ళవలెను. మరియు ఆ చట్టము క్రింద అర్ధ-మాసిక చెల్లింపు పొందుచున్న ఎవరేని కార్మికుడు ఎప్పటికప్పుడు అట్టి పరీక్ష చేయించుకొనవలెనని, కోరబడినచో అట్లు చేయించుకొనవలెను. వైద్య పరీక్ష.

అయితే, ఈ చట్టము ననుసరించి చేసిన నియమముల ప్రకారము కాక ఇతర విధముగా, లేక విహితపరచబడునట్టి అంతరావధుల కంటె ఎక్కువ అంతరావధులలో ఒక వైద్యునిచే పరీక్షింపబడుటకు వెళ్ళవలెనని కార్మికుణ్ణి కోరరాదు.

(2) వైద్య పరీక్ష కొరకు వెళ్ళవలెనని ఉపపరిచ్ఛేదము (1) క్రింద నియామకునిచే, లేక ఎప్పుడైనను కమీషనరుచే కోరబడిన మీదట ఎవరేని కార్మికుడు అర్హుడైన వైద్యునిచే అట్లు పరీక్ష చేయించుకొనుటకు నిరాకరించినచో, లేక ఏ విధముగానైనను ఆ పరీక్షకు ఆటంకము కలిగించినచో, చాలినంత కారణమునుబట్టి పరీక్షకొరకు వెళ్ళలేకపోయిననే తప్ప, అట్లు వెళ్ళుటకు నిరాకరించిన ఏదేని సందర్భములో అట్టి నిరాకరణ, లేక ఆటంకము కొనసాగుచుండు కాలావధిలో, నష్టపరిహారమునకై అతనికి గల హక్కు నిలిపివేయబడును.

(3) ఎవరేని కార్మికుడు, వైద్య పరీక్ష కొరకు వెళ్ళవలెనని ఉప పరిచ్ఛేదము (1) క్రింద అపేక్షితమైన కాలావధి గడచుటకు పూర్వము, అతడు ఏ స్థలములో నియమింపబడియున్నాడో ఆ స్థలము నుండి, అట్లు పరీక్షింపబడ కుండగనే స్వచ్ఛందముగా వెడలిపోయినచో, అతడు తిరిగివచ్చి అట్టి పరీక్ష చేయించుకొను వరకు, నష్టపరిహారమునకై అతనికి గల హక్కు నిలిచిపోవును.

(4) నష్టపరిహారమునకై తనకుగల హక్కు ఉపపరిచ్ఛేదం (2) లేక (3) క్రింద నిలిపివేయబడిన కార్మికుడు, ఆ రెండు పరిచ్ఛేదములలో దేని క్రింద గాని కోరబడినట్లు వైద్య పరీక్ష చేయించుకొనకుండ మరణించినయెడల, కమీషనరు, తాను సబబని భావించినచో, మృత కార్మికుని ఆశ్రితులకు నష్ట పరిహారమును చెల్లించుట కొరకు ఆదేశించవచ్చును.

(5) నష్టపరిహారమునకు గల హక్కు ఉపపరిచ్ఛేదం (2) లేక (3) క్రింద నిలిపివేయబడినయెడల, అట్లు హక్కు నిలిపివేయబడిన కాలావధి విషయంలో ఎట్టి నష్టపరిహారము చెల్లింపదగియుండదు, మరియు అట్లు నిలిపివేయబడిన కాలావధి 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) లోని ఖండం (డి)లో నిర్దేశించిన నిరీక్షణ కాలావధి ముగియుటకు పూర్వము ప్రారంభమైనచో హక్కు నిలిపి వేయబడిన కాలావధిమేరకు నిరీక్షణ కాలావధిని పొడిగించవలెను.

(6) క్షతుడైన ఎవరేని కార్మికుని నియామకుడు అతనిని అర్హుడైన ఒక వైద్యునిచే ఉచితముగా పరీక్షింపజేయజూపినపుడు, అట్టి వైద్యునితో వైద్య పరిచర్య చేయించుకొనుటకు అతడు నిరాకరించినయెడల, లేక అట్టి వైద్య పరిచర్యకు అంగీకరించి అట్టి వైద్యుని సలహాలను బుద్ధిపూర్వకముగ పాటించని యెడల, ఆ కార్మికుడు అటు పిమ్మట అర్హుడైన ఒక వైద్యునిచే నియతముగా వైద్య పరిచర్య చేయించుకొనలేదని, లేక అట్టి పరిచర్య చేయించుకొని అతని సలహాలను బుద్ధిపూర్వకముగ పాటించలేదనియు ఆ కేసు పరిస్థితులలో అట్టి

నిరాకరణ, నిర్లక్ష్యము లేక పాటింపమి అయుక్తమైనదనియు తద్వారా ఆ క్షతి మరింత తీవ్రమైపోయినదనియు రుజువుపరచబడినచో, ఆ క్షతి మరియు దాని వలన కలిగిన అశక్తత ఆ కార్మికుడు అర్హుడైన ఒక వైద్యుని నియతముగా వైద్య పరిచర్య చేయించుకొని అతని సలహాలను పాటించియుండినచో అవి యుక్తముగా ఎట్టి స్వభావపువైయుండెడివో మరియు ఎంతకాలము ఉండెడివో అట్టి స్వభావపువి మరియు అంతకాలము ఉండినవిగా భావింపబడవలెను మరియు నష్ట పరిహారము ఏదేని ఉన్నచో ఆ ప్రకారము చెల్లింపదగియుండును.

ఒప్పందము చేసికొనుట.

12. (1) (ఈ పరిచ్ఛేదంలో ఇటు పిమ్మట యజమాని అని నిర్దేశించబడు) ఎవరేని వ్యక్తి తన వ్యాపార, లేక వర్తకము అనుక్రమములో, లేక తన వ్యాపార, లేక వర్తక ప్రయోజనముల కొరకు, (ఈ పరిచ్ఛేదములో ఇటు పిమ్మట ఒప్పందముదారు (కాంట్రాక్టరు) అని నిర్దేశింపబడు) ఎవరేని ఇతర వ్యక్తితో, మామూలుగా యాజమాని యొక్క వ్యాపారములో లేక వర్తకములో భాగమైనట్టి ఏదేని మొత్తము పని, లేక అందు ఏదేని భాగము కాంట్రాక్టరుచే, లేక అతని క్రింద నిర్వహింపబడుటకై ఒప్పందము చేసికొనినయెడల, యజమాని ఆ పని నిర్వహణలో నియుక్తుడైన ఏ కార్మికునికైనను, ఆ కార్మికుడు నేరుగా తనచే నియుక్తుడైయుండినట్లుగనే, నష్టపరిహారం చెల్లించుటకు బాధ్యుడైయుండును; మరియు నష్టపరిహారం యజమాని నుండి క్లెయిం చేసినయెడల, ఈ చట్టములో నియామకుని గూర్చిన నిర్దేశములకు బదులు యజమాని అను నిర్దేశము ఉంచ బడిన ఎట్లో అట్లే ఈ చట్టము వర్తించును: అయితే నష్టపరిహారపు మొత్తమును ఆ కార్మికుడు నేరుగా ఎవరిచే నియమింపబడినాడో ఆ నియామకుని క్రింద గల వేతనమునుబట్టి లెక్కకట్టవలెను.

(2) యజమాని ఈ పరిచ్ఛేదం క్రింద నష్టపరిహారమును చెల్లించవలసి యున్నయెడల, అతడు కాంట్రాక్టరుచే లేక ఆ కార్మికుడు ఎవరి నుండి నష్ట పరిహారము వసూలు చేసికొనగలిగియుండెడివాడో అట్టి ఎవరేని ఇతర వ్యక్తిచే నష్టపూర్తి చేయబడుటకు హక్కుకలిగియుండును, మరియు తానే ఒక యజమాని అయినట్టి ఎవరేని కాంట్రాక్టరు, ఈ పరిచ్ఛేదం క్రింద ఒక యజమానికి నష్ట పరిహారము చెల్లించవలసియున్నయెడల లేక నష్టపూర్తి చేయవలసియున్నయెడల అతడు, తనకు ఒక కాంట్రాక్టరుగా ఉన్నట్టి ఏ వ్యక్తి నుండి కార్మికుడు నష్ట పరిహారము వసూలు చేసికొనగలిగియుండెడి వాడో ఆ వ్యక్తిచే నష్టపూర్తి చేయ బడుటకు హక్కు కలిగియుండును, మరియు అట్టి ఏదేని నష్టపూర్తికి గల హక్కును గూర్చినట్టియు దాని మొత్తమును గూర్చినట్టియు ప్రశ్నలన్నింటిని, కరారు ఏదియు లేనిచో, కమీషనరు పరిష్కరించవలెను.

(3) ఈ పరిచ్ఛేదంలో నున్నదేదియు, యజమానికి బదులు కాంట్రాక్టరు నుండి నష్టపరిహారమును వసూలు చేసికొనుటకు కార్మికుని నివారించునదిగా అన్వయించబడరాదు.

(4) యజమాని ఏ ఆవరణలపై పనిని నిర్వహించుటకు, సందర్భాను సారముగా, పూనుకొనినాడో, లేక మామూలుగా పూనుకొనునో, లేక ఏ ఆవరణలు అన్యథా అతని నియంత్రణ లేక నిర్వహణ (మేనేజిమెంటు) క్రింద గలవో ఆ ఆవరణలలో లేక తత్సమీపమున కాక ఇతరచోట ఆ దుర్ఘటన జరిగిన ఏదేని సందర్భములో ఈ పరిచ్ఛేదం వర్తించదు.

13. ఎవరేని కార్మికుడు ఏదేని క్షతి విషయమున నష్టపరిహారమును వసూలు చేసికొనినచో – ఆ నష్టపరిహారమును చెల్లించిన వ్యక్తికానట్టి ఎవరేని వ్యక్తిపై తద్విషయమున హానిపరిహారం చెల్లించుటకు శాసనిక దాయిత్వం మోపునట్టి పరిస్థితులలో ఆ క్షతి కలిగినయెడల, ఆ నష్టపరిహారం చెల్లించిన వ్యక్తి మరియు 12వ పరిచ్ఛేదం క్రింద నష్టపూర్తి చెల్లించవలసినదని కోరబడిన ఎవరేని వ్యక్తి, పైన చెప్పినట్లు హానిపరిహారమును చెల్లించుటకు అట్లు బాధ్యుడైనట్టి వ్యక్తి నుండి నష్టపూర్తి పొందుటకు హక్కుకలిగియుందురు. అన్య వ్యక్తిపై యజమానికిగల ప్రత్యుపాయములు.

14. (1) ఎవరేని నియామకుడు, ఎవరేని కార్మికునిపట్ల ఈ చట్టము క్రింద గల దాయిత్వం విషయంలో ఎవరేని భీమాకర్తలతో ఒప్పందము కుదుర్చు కొనినయెడల, ఆ నియామకుడు దివాలాతీసిన సందర్భములో, లేక తన ఋణ దాతలతో రాజీచేసికొనిన, లేక ఏదేని ఏర్పాటు పథకము చేసికొనిన సందర్భములో లేక ఆ నియామకుడు ఒక కంపెనీ అయినచో, ఆ కంపెనీ పరిసమాపనమగుట ప్రారంభ మైన సందర్భములో, ఆ దాయిత్వం విషయంలో భీమాకర్తలపై నియామకునికి గల అధికారములు, దివాలాకు, లేక కంపెనీల పరిసమాపమునకు సంబంధించి తత్సమయమున అమలునందుండు ఏదేని శాసనములో ఏమియున్నప్పటికినీ, ఆ కార్మికునికి బదిలీయై అతనియందు నిహితమైయుండును, మరియు అట్లు బదిలీ అయిన మీదట, భీమాకర్తలు, వారే నియామకులు అయియుండిన ఎట్లో అట్లే అవే అధికారములు, మరియు ప్రత్యుపాయములు కలిగియుందురు; మరియు అవే దాయిత్వములకు లోనైయుందురు, అయినను భీమాకర్తలు నియామకునిపట్ల ఎంత దాయిత్వం కలిగియుండెడివారో అంతకంటె ఎక్కువ దాయిత్వం ఆ కార్మికునిపట్ల కలిగియుండరు. నియామకుని దివాలా.

(2) కార్మికునిపట్ల భీమాకర్తలకు గల దాయిత్వం, ఆ కార్మికునిపట్ల నియామకునికిగల దాయిత్వం కంటె తక్కువగ ఉన్నచో, కార్మికుడు, మిగతా మొత్తము కొరకు దివాలా చర్యలలో లేక సమాపనములో రుజువు చేయవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదం (1)లో నిర్దేశించిన ఏదేని కేసులో నియామకుడు, భీమాకర్తలతో చేసికొనిన (ఒప్పందము)లోని (ప్రీమియం చెల్లింపు కొరకు గల నిబంధన తప్ప ఇతరమైన) ఏదేని నిబంధనలను లేక షరతులను నియామకుడు పాటించని కారణమున ఆ కాంట్రాక్టు చెల్లనిది, లేక చెల్లనిదిగ చేయదగినది అయినయెడల, ఆ ఉపపరిచ్ఛేదంలోని నిబంధనలు, ఆ ఒప్పందము చెల్లనిది, లేక చెల్లనిదిగా చేయదగినది కాకుండిన ఎట్లో అట్లే వర్తించును, మరియు కార్మికునికి చెల్లించిన మొత్తము కొరకు దివాలా చర్యలలో గాని సమాపనలోగాని రుజువు పరచుటకు భీమాకర్తలు హక్కు కలిగియుందురు:

అయితే, దుర్ఘటన జరుగుటను గూర్చియు దాని వలన కలిగిన అశక్తతను గూర్చియు కార్మికుడు, దివాలా, లేక సమాపక చర్యలు ప్రారంభించబడినవని అతనికి తెలిసిన పిమ్మట ఆచరణ సాధ్యమైనంత త్వరగా భీమాకర్తలకు తెలియజేయనియెడల, ఈ పరిచ్ఛేదంలోని నిబంధనలు వర్తించవు.

(4) ప్రెసిడెన్సీ పట్టణముల దివాలా చట్టము, 1909 యొక్క 49వ పరిచ్ఛేదం క్రింద లేక ప్రొవిన్షియల్ దివాలా చట్టము, 1920 యొక్క 61వ పరిచ్ఛేదం క్రింద, లేక ఇండియన్ కంపెనీస్ యాక్టు, 1913 యొక్క 230వ పరిచ్ఛేదం క్రింద, ఒక దివాలాదారుని ఆస్తి పంపిణీలో లేక పరిసమాపన చేయబడుచున్న కంపెనీ యొక్క సంపత్తుల పంపిణీలో ఇతర ఋణములన్నింటి కంటె 1909 లోని 3. 1920 లోని 5. 1913 లోని 7.

పూర్వికత ఇచ్చి చెల్లించవలసిన ఋణములలో ఏ నష్టపరిహారమునకైన దాయిత్వము, సందర్భానుసారముగ దివాలాదారుని న్యాయనిర్ణయ ఉత్తరువు తేదీకి పూర్వం, లేక పరిసమాపన ప్రారంభమైన తేదీకి పూర్వం ప్రాప్తించినదో అట్టి ఏదేని నష్టపరిహారం విషయంలో రావలసిన మొత్తం చేరియున్నట్లు భావించవలెను, మరియు ఆ చట్టములు ఆ ప్రకారము ప్రభావము కలిగియుండును.

(5) నష్టపరిహారము అర్థ-మాసిక చెల్లింపు అయినయెడల, దాని విషయమున రావలసిన మొత్తము, ఈ పరిచ్ఛేదం నిమిత్తం 7వ పరిచ్ఛేదం క్రింద విమోచన కొరకు దరఖాస్తు చేయబడినచో, ఆ అర్థ-మాసిక చెల్లింపు విమోచన చేయబడదగినదైనచో, ఎంత ఏకరాశి మొత్తమునకు విమోచన చేయబడవచ్చునో అంత మొత్తముగా ఎంచబడవలెను, మరియు అట్టి మొత్తమును గూర్చి కమీషనరు ఇచ్చిన ధ్రువపత్రం అందుకు నిశ్చాయకమైన రుజువైయుండును.

(6) ఉపపరిచ్ఛేదం (4) యొక్క నిబంధనలు, ఏ మొత్తం కొరకు ఉపపరిచ్ఛేదం (3) క్రింద రుజువుపరచుటకు భీమాకర్తకు హక్కుకలదో అట్టి ఏదేని మొత్తము విషయమున వర్తించును; కాని, అన్యథా, ఆ దివాలాదారు, లేక పరిసమాపన చేయబడుచున్న కంపెనీ, ఉపపరిచ్ఛేదం (1)లో నిర్దేశించిన ఒప్పందము (కాంట్రాక్టు) భీమాకర్తలతో చేసికొనినయెడల, ఆ నిబంధనలు వర్తించవు.

(7) ఏదేని కంపెనీ కేవలము పునర్నిర్మాణము కొరకు లేక మరొక కంపెనీలో విలీనం చేయుట కొరకు మాత్రమే స్వచ్ఛందముగా పరిసమాపన చేయబడు చున్నయెడల, ఈ పరిచ్ఛేదము వర్తించదు.

నియామకుడు అంతరణ చేసిన సంపత్తులపై నష్టపరిహారము నకు ప్రథమ ప్రభార హక్కు ఉండుట.

14-ఎ. ఎవరేని నియామకుడు ఏదేని నష్టపరిహారం కొరకైన దాయిత్వం ప్రాప్తించిన తరువాత, అట్టి నష్టపరిహారము విషయమున చెల్లించవలసిన ఏదేని మొత్తమును చెల్లించకుండనే తన సంపత్తులను అంతరణ చేసినయెడల, తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనంలో ఏమియున్నప్పటికిని, అట్లు అంతరణచేసిన సంపత్తులలో స్థిరాస్తి అయినట్టి భాగముపై అట్టి మొత్తమునకు ప్రథమ ప్రభారహక్కు ఉండును.

మాస్టర్లకు, నావికులకు సంబంధించిన ప్రత్యేక నిబంధనలు.

15. ఓడల మాస్టర్లు, లేక నావికులైనట్టి కార్మికుల విషయములో ఈ చట్టము, ఈ క్రింది మార్పులకులోబడి వర్తించును, అనేవనగా:-

(1) క్షతుడైన వ్యక్తి ఓడయొక్క మాస్టరు అయియున్న సందర్భములో తప్ప, దుర్ఘటన నోటీసును, మరియు నష్టపరిహారమునకైన క్లెయిమును మాస్టరుపై, అతడు నియామకుడు అయియుండిన ఎట్లో అట్లే తామీలు చేయ వచ్చును. కాని, ఆ దుర్ఘటన ఓడపై జరిగి అశక్తత ఓడపైననే ప్రారంభమైన యెడల, ఏ నావికుడైనను ఆ దుర్ఘటన యొక్క నోటీసు ఏదియు ఈయనక్కరలేదు.

(2) ఎవరేని మాస్టరు, లేక నావికుడు మరణించినచో, అట్టి మరణవార్త క్లెయిముదారుకు అందిన పిమ్మట ఒక సంవత్సరములోపల, లేక ఆ ఓడ అందులో ఉన్నవారందరితో జాడ తెలియకుండ పోయినయెడల లేక పోయినట్లు భావించబడిన యెడల, అట్లు ఆ ఓడ జాడతెలియకుండ పోయిన, లేక పోయినట్లు భావించబడిన తేదీ నుండి పదునెనిమిది మాసములలోపల, నష్టపరిహారమును క్లెయిము చేయవలెను:

అయితే, నష్టపరిహారమునకైన ఏదేని క్లెయిమును ఈ ఉపపరిచ్ఛేదంలో నిబంధించినట్లు సకాలంలో పెట్టుకొనక పోయినప్పటికిని అందుకు చాలినంత కారణమున్నదని కమీషనరు అభిప్రాయపడినయెడల, కమీషనరు ఆ క్లెయిమును గ్రహించవచ్చును.

(3) క్షతుడైన ఎవరేని మాస్టరును, లేక నావికుడిని భారతదేశములోని ఏదేని భాగంలో, లేక ఏదేని విదేశంలో ఉన్మోచితుని చేసినయెడల, లేక అంతకు క్రితమే విడిచిపెట్టినయెడల, ఆ భాగంలో ఎవరేని న్యాయాధీశునిచే లేక మేజిస్ట్రేటుచే, లేక ఆ విదేశములోని కాన్సలరు ఆఫీసరుచే తీసికొనబడి, ఎవరిచేత తీసికొనబడినవో ఆ వ్యక్తిచే కేంద్ర ప్రభుత్వమునకు లేక ఏదేని రాష్ట్ర ప్రభుత్వమునకు పంపబడిన ఏవేని వాఙ్మూలములు, ఆ క్లెయిమును అమలు చేయించుటకైన ఏదేని చర్యలో, ఈ క్రింద తెలిపిన పరిస్థితులలో, సాక్ష్యములో స్వీకారయోగ్యమైనవగును, ఆ పరిస్థితులేవనగా:-

(ఎ) ఆ వాఙ్మూలము ఏ న్యాయాధీశుని, మేజిస్ట్రేటు, లేక కాన్సలరు ఆఫీసరు సమక్షమున ఈయబడినదో వారి సంతకము ద్వారా అధిప్రమాణీకరించబడియున్నచో;

(బి) సందర్భానుసారముగ, ప్రతివాది, లేక నిందితుడు స్వయముగా గాని ఏజెంటు ద్వారా గాని సాక్షిని అడ్డ పరీక్ష చేయుటకు అవకాశము కలిగియుండినచో; మరియు

(సి) ఆ వాఙ్మూలము ఒక క్రిమినలు చర్య యొక్క అనుక్రమములో ఈయబడినయెడల, ఆ వాఙ్మూలము నిందితుని సమక్షమున ఈయబడినదని రుజువు చేయబడినచో;

మరియు అట్టి ఏదేని వాఙ్మూలముపై సంతకము చేసినట్లు కాన్పించు వ్యక్తి సంతకమును, లేక అతని అధికారిక ప్రతిపత్తిని రుజువుపరచుట ఏ కేసులోను, ఆవశ్యకము కాదు. మరియు ప్రతివాది లేక నిందితుడు సాక్షిని అడ్డ పరీక్ష చేయు అవకాశము కలిగియుండెననియు, క్రిమినలు చర్యలో ఈయబడినచో ఆ వాఙ్మూలము నిందితుని సమక్షమున ఈయబడినదనియు అట్టి వ్యక్తి ఇచ్చిన ధ్రువపత్రం, తద్విరుద్ధముగా రుజువు చేయబడిననే తప్ప, అతడు అట్టి అవకాశము కలిగియుండెననుటకును మరియు అది అట్లు ఈయబడినదనుటకును చాలిన సాక్ష్యమైయుండును.

(4) ఏ కాలావధిలో ఓడ సొంతదారు, వాణిజ్య నౌకలకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనం క్రింద, క్షతుడైన మాస్టరు, లేక నావికుని పోషణ వ్యయములను భరించుటకు బాధ్యుడైయున్నాడో ఆ కాలావధి విషయమున అర్ధ-మాసిక చెల్లింపు ఏదియు చేయదగియుండదు.

(5) పెన్షన్సు (నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్సు అండ్ మర్కంటైల్ మెరీన్) యాక్టు, 1939 క్రింద చేసిన వార్ పెన్షన్సు అండ్ డిటెన్షన్ అలవెన్సెస్ (మర్కంటైల్ మెరీన్ ఎట్‌సెట్రా) స్కీం, 1939, లేక వార్ పెన్షన్సు అండ్ డిటెన్షన్ అలవెన్సెస్ (ఇండియన్ సీమెన్ ఎట్‌సెట్రా) స్కీం, 1941 క్రింద లేక కేంద్ర ప్రభుత్వం చేసిన యుద్ధ పెన్షనులు మరియు నిరోధపు బత్తెములు (భారత నావికుల)

2 మరియు 3 జార్జి 6సి 83.

పథకము, 1942 క్రింద ఏ క్షతి విషయమున గ్రాట్యుటీ, బత్తెము లేక పింఛను చెల్లింపుకు నిబంధన చేయబడినదో అట్టి ఏదేని క్షతి విషయమున ఈ చట్టము క్రింద నష్టపరిహారమేదియు చెల్లింపబడదగియుండదు.

(6) ఏదేని శారీరక క్షతి విషయములో ఈ చట్టము ద్వారా కోరబడిన గడువులోపల నోటీసు ఈయనందున, లేక క్లెయిము చేయనందున, లేక చర్యలు ప్రారంభించనందున, ఈ క్రింది పరిస్థితులలో ఈ చట్టము క్రింద చర్యలు ప్రారంభించుటకు ఆటంకము కాదు, అవేవనగా:-

(ఎ) పై ఖండములో నిర్దేశించిన ఏదేని పథకం క్రింద ఆ క్షతి విషయములో చెల్లింపు కొరకు దరఖాస్తు చేసినచో, మరియు

(బి) ఆ క్షతి, ఆ దరఖాస్తు ఏ పథకం క్రింద చేయబడినదో ఆ పథకములో చెల్లింపుల కొరకు నిబంధన చేయబడినట్టి క్షతియే అని యుక్తముగా విశ్వసించి సదరు దరఖాస్తు చేయబడినదనియు, ఆ క్షతి అట్టి క్షతి కాదను కారణముపై ఆ దరఖాస్తు త్రోసివేయబడినదని, లేక ఆ దరఖాస్తును పురస్కరించుకొని చేసిన చెల్లింపులు ఆపివేయబడినవనియు రాజ్యప్రభుత్వం ధ్రువీకరించినచో, మరియు

(సి) సదరు రాజ్య ప్రభుత్వపు ధ్రువపత్రం ఈ చట్టము క్రింద చర్యలు ప్రారంభించిన వ్యక్తికి అందజేయబడిన తేదీ నుండి ఒక మాసములోపల ఆ చర్యలు ప్రారంభించబడినచో.

నష్టపరిహారమును గూర్చి వివరణలు. 16. రాజ్య ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా, కార్మికులను నియమించు ప్రతి వ్యక్తి, లేక ఏదేని నిర్దిష్ట కోవకుచెందిన అట్టి వ్యక్తులు, ఆ అధిసూచనలో నిర్దిష్టపరచునట్టి కాలములో, అట్టి ప్రరూపములో మరియు అట్టి ప్రాధికారికి, క్రిందటి సంవత్సరములో నియామకుడు నష్టపరిహారము చెల్లించిన క్షతుల సంఖ్యను, అట్టి నష్టపరిహారపు మొత్తమును మరియు నష్టపరిహారమును గూర్చి రాజ్యప్రభుత్వం ఆదేశించునట్టి ఇతర వివరములను నిర్దిష్టపరచుచు సరియైన ఒక వివరణను పంపవలెనని ఆదేశించవచ్చును.

కాంట్రాక్టు ద్వారా వదలుకొనుట. 17. ఎవరేని కార్మికుడు ఉద్యోగము మూలంగా లేక ఉద్యోగానుక్రమములో కలిగిన ఏదేని శారీరక క్షతికిగాను నియామకుని నుండి నష్టపరిహారం పొందుటకు గల హక్కును వదలుకొనుచు చేసికొనిన ఏదేని కాంట్రాక్టు గాని కరారుగాని, అది ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము చేసికొనినదైనను తరువాత చేసికొనినదైనను ఈ చట్టము క్రింద నష్టపరిహారము చెల్లించుటకు ఎవరేని వ్యక్తికి గల బాధ్యతను తొలగించునదిగా, లేక తగ్గించునదిగా తాత్పర్యమునిచ్చు నంతమేరకు, చెల్లనిదగును.

1959 లోని 5. 18. (వయస్సును రుజువుచేయుట) కార్మికుల నష్టపరిహార (సవరణ) చట్టము, 1959 యొక్క 12వ పరిచ్ఛేదము ద్వారా (1-6-1959 తేదీల లగాయతు) రద్దు చేయబడినది.

శాస్తులు. 18ఎ. (1) ఏ వ్యక్తియైనను-

(ఎ) అతడు 10వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (3) క్రింద నిర్వహించవలసినట్టి నోటీసు పుస్తకమును నిర్వహించకున్నచో, లేక

(బి) అతడు పరిచ్ఛేదము 10ఎ యొక్క ఉపపరిచ్ఛేదము (1) క్రింద పంపవలసినట్టి వివరణను పంపకున్నచో, లేక

(సి) అతడు పరిచ్ఛేదము 10బి క్రింద పంపవలసినట్టి రిపోర్టును పంప కున్నచో, లేక

(డి) అతడు 16వ పరిచ్ఛేదం క్రింద పంపవలసినట్టి వివరణ పంప కున్నచో,

అయిదు వందల రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపబడును.

(2) ఈ పరిచ్ఛేదం క్రింద అభియోగమేదియు కమీషనరుచే తప్ప లేక అతని పూర్వ మంజూరీతో తప్ప తేబడరాదు: మరియు ఆరోపిత అపరాధము చేయబడినట్లు కమీషనరుకు తెలిసిన తేదీ నుండి ఆరు మాసముల లోపల ఫిర్యాదు చేయబడిననే తప్ప, ఏ న్యాయస్థానంగాని ఈ పరిచ్ఛేదం క్రింది ఏ అపరాధమున్నైనను సంజ్ఞానం చేయరాదు.

## అధ్యాయము - 3

## కమీషనర్లు

19. (1) (క్షతుడైన వ్యక్తి కార్మికుడేనా కాదా అను ప్రశ్నతోసహా) నష్ట పరిహారము చెల్లించుటకు ఎవరేని వ్యక్తికిగల దాయిత్వమును గూర్చి లేక (అశక్తత స్వభావం, లేక విస్తృతిని గూర్చిన ప్రశ్నతోసహా) నష్టపరిహార మొత్తమును లేక గడువును గూర్చి ఈ చట్టము క్రింది ఏదేని చర్యలలో ఏదేని ప్రశ్న ఉత్పన్నమైనచో ఆ ప్రశ్నను, కరారు ఏదియు లేనపుడు కమీషనరు పరిష్కారము చేయవలెను. కమీషనర్లకు నిర్దేశము.

(2) ఈ చట్టము ననుసరించి, లేక ఈ చట్టము క్రింద ఒక కమీషనరు పరిష్కరించవలసిన, నిర్ణయము ఒసగవలసిన, లేక చర్యతీసికొనవలసిన ఏదేని ప్రశ్నను పరిష్కరించుటకు, లేక నిర్ణయము ఒసగుటకు లేక చర్యతీసికొనుటకు, లేక ఈ చట్టము క్రింద కలిగిన ఏదేని దాయిత్వమును నిర్వర్తింపజేయుటకు ఏ సివిలు న్యాయస్థానమునకు గాని అధికారిత ఉండదు.

20. (1) రాజ్య ప్రభుత్వం రాజపత్రములో అధిసూచన ద్వారా ఏ వ్యక్తి యైనను ఆ అధిసూచనలో నిర్దిష్టపరచబడు ప్రాంతమునకు కార్మికుల నష్ట పరిహారపు కమీషనరుగా నియమించవచ్చును. కమీషనర్ల నియామకము.

(2) ఏదేని ప్రాంతము కొరకు ఒకరి కంట ఎక్కువమంది కమీషనర్లను నియమించినయెడల, రాజ్య ప్రభుత్వం సాధారణ, లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా వారి మధ్య కార్యకలాపము యొక్క పంపిణీని క్రమబద్ధము చేయవచ్చును.

(3) ఈ చట్టము క్రింద నిర్ణయము కొరకు తనకు నిర్దేశింపబడిన ఏదేని విషయముపై నిర్ణయము నొసగుటకు పరిశీలన జరుపుటలో తనకు సహాయ పడుటకై, పరిశీలన క్రిందనున్న విషయమునకు సంబంధించిన ఏదేని విషయమును గూర్చి ప్రత్యేక పరిజ్ఞానము కలిగియున్న ఒకరిని, లేక అంతకెక్కువ మందిని ఎంపిక చేసికొనవచ్చును.

1860 లోని 45. (4) ప్రతియొక కమీషనరును భారత శిక్షాస్మృతి యొక్క భావపరిధిలో ఒక పబ్లిక్కు సేవకుడుగా భావించవలెను.

చర్యల స్థలము మరియు బదిలీ.

21. (1) ఏదేని విషయమును ఈ చట్టము క్రింద ఒక కమీషనరు గాని అతని సమక్షమున గాని జరుపవలసియున్నయెడల, అది, ఈ చట్టపు నిబంధనలకును ఈ చట్టము క్రింద చేసిన నియమములకును లోబడి, ఏ దుర్ఘటన వలన క్షతి కలిగినదో ఆ దుర్ఘటన జరిగిన ప్రాంతపు కమీషనరుగాని అతని సమక్షమున గాని జరుపవలెను.

అయితే, కార్మికుడు ఒక ఓడ మాస్టరు, లేక ఒక నావికుడు అయిన యెడల, అట్టి ఏదేని విషయమును ఆ ఓడ సొంతదారు లేక ఏజెంటు నివసించు చున్న లేక వర్తకము సాగించుచున్న ప్రాంతపు కమీషనరుగాని, అతని సమక్షమున గాని జరుపవచ్చును.

(2) తన సమక్షమున నడుచుచున్న ఏవేని చర్యల నుండి ఏర్పడిన ఏదేని విషయముపై చర్యతీసికొనుటకు అదే రాజ్యములోనివాడైనను కాకున్నను ఎవరేని ఇతర కమీషనరుకు ఎక్కువ అనుకూలముగా ఉండునని ఎవరేని కమీషనరు అభిప్రాయపడినచో అతడు, ఈ చట్టము క్రింద చేసిన ఏవేని నియమములకు లోబడి ఆ విషయమును రిపోర్టు కొరకు గాని పరిష్కారము కొరకు గాని అట్టి ఇతర కమీషనరుకు బదిలీ చేయవలెనని ఉత్తరువు చేయవచ్చును, మరియు అతడు అట్లు చేసినచో, అట్టి విషయముపై నిర్ణయము నొసగుటకు సంబద్ధమైన అన్ని దస్తావేజులను వెంటనే అట్టి ఇతర కమీషనరుకు పంపవలెను, మరియు ఆ విషయమును పరిష్కారమునకై పంపినయెడల, తన వద్దనున్న లేక ఆ చర్యయొక్క ఎవరేని పక్షకారు మేలుకొరకు తాను పెట్టుబడి పెట్టిన ఏదేని డబ్బు కూడా విహితరీతిగా పంపవలెను:

అయితే, చర్యయొక్క ఎవరేని పక్షకారు తన సమక్షమున హాజరైన యెడల, కమీషనరు, విన్నవించుకొనుటకు అట్టి పక్షకారుకు, అవకాశము ఈయకుండ ఏదేని ఏకరాశి మొత్తమును ఆశ్రితుల మధ్య పంపిణీ చేయుటకు సంబంధించిన బదిలీ ఉత్తరువేదియు చేయరాదు:

అంతేకాక, ఒక కార్మికునికి వాస్తవంగా చెల్లించుటకు, లేక ఏదేని ఏకరాశి మొత్తమును ఆశ్రితుల మధ్య పంపిణీ చేయుటకు సంబంధించిన విషయము తప్ప, ఏ ఇతర విషయమును గాని, ఈ ఉపపరిచ్ఛేదము క్రింద పరిష్కారమునకై బదిలీ చేయుటకు చర్యాపక్షకారులు అంగీకరించిననే గాని, అదే రాజ్యములోని కమీషనరుకు రాజ్యప్రభుత్వ పూర్వ మంజూరీతో తప్ప, లేక వేరొక రాజ్యములోని కమీషనరుకు ఆ రాజ్యప్రభుత్వ పూర్వ మంజూరీతో తప్ప, దానిని అట్లు బదిలీ చేయరాదు.

(3) అట్లు ఏదేని విషయము ఎవరికి బదిలీ చేయబడినదో ఆ కమీషనరు, ఈ చట్టము క్రింద చేయబడిన నియమములకు లోబడి, దాని పరిశీలన జరిపి, ఆ విషయము రిపోర్టుకై బదిలీ చేయబడినచో దానిపై తన రిపోర్టు పంపవలెను, లేక ఆ విషయము పరిష్కారమునకై బదిలీ చేయబడినచో, ఆ చర్యలను అవి మొదట తన సమక్షముననే ప్రారంభమైన ఎట్లో అట్లే కొనసాగించవలెను.

(4) ఏదేని విషయము ఉపపరిచ్ఛేదము (2) క్రింద రిపోర్టుకై ఎవరికి బదిలీ చేయబడినదో ఆ కమీషనరు నుండి రిపోర్టు అందిన మీదట, అది ఎవరిచే నిర్దేశింపబడినదో ఆ కమీషనరు అట్లు నిర్దేశించబడిన విషయముపై అట్టి రిపోర్టు ననుసరించి నిర్ణయము ఒసగవలెను.

(5) రాజ్య ప్రభుత్వం ఏ విషయమునైనను, తాను నియమించిన ఎవరేని కమీషనరు నుండి, తాను నియమించిన వేరొక కమీషనరుకు బదిలీ చేయవచ్చును.

22. (1) ఎవరేని ఆశ్రితుడు, లేక ఆశ్రితులు నష్టపరిహారము కొరకై పెట్టుకొను దరఖాస్తు మినహా, ఏదేని విషయమునకు సంబంధించి పక్షకారుల మధ్య ఏదేని ప్రశ్న ఉత్పన్నమైనపుడు వారు దానిని కరారు ద్వారా పరిష్కరించుకొన లేకపోయిననే తప్ప, దానిని పరిష్కరించుమని కమీషనరుకు దరఖాస్తు ఏదియు పెట్టుకొనరాదు. దరఖాస్తు ప్రరూపము.

(2) దరఖాస్తును విహిత ప్రరూపములో కమీషనరుకు పెట్టుకొనవలెను; దానికి విహితమైన ఫీజు ఏదేని ఉన్నచో ఆ దరఖాస్తుతోపాటు దానిని చెల్లించవలెను, మరియు విహితము చేయబడునట్టి ఏవేని వివరములకు అదనముగా ఈ క్రింది వివరములు అందు ఉంచవలెను, అవేవనగా:-

(ఎ) ఆ దరఖాస్తును ఏ పరిస్థితులలో పెట్టుకొనడమైనదో ఆ పరిస్థితుల సంగ్రహ వివరణ, మరియు దరఖాస్తుదారు క్లెయిముచేయు పరిహారము లేక ఉత్తరువు;

(బి) ఎవరేని నియామకుని నుండి నష్టపరిహారము క్లెయిము చేయు సందర్భంలో దుర్ఘటన జరిగినట్లు నియామకునికి నోటీసు తామీలు చేసిన తేదీ మరియు అట్టి నోటీసును తామీలు చేయనిచో, లేక సకాలంలో తామీలు చేయనిచో, తామీలు చేయకుండుటకు కారణము;

(సి) పక్షకారుల పేర్లు మరియు చిరునామాలు, మరియు

(డి) నష్టపరిహారము కొరకు ఆశ్రితులు దరఖాస్తు చేసిన సందర్భంలో తప్ప, ఏ విషయములపై కరారు కుదిరినదో, లేక ఏ విషయములపై కరారు కుదరలేదో ఆ విషయముల సంగ్రహ వివరణ;

(3) దరఖాస్తుదారు నిరక్షరాస్యుడైనచో, లేక ఏదేని ఇతర కారణం వలన కావలసిన సమాచారమును వ్రాతమూలకముగ అందజేయలేకపోయినచో, దరఖాస్తుదారు అట్లు కోరినయెడల ఆ దరఖాస్తును కమీషనరు ఆదేశము - క్రింద తయారుచేయవలెను.

22ఎ. (1) ప్రాణాంతకమైన క్షతికి గురియైన ఎవరేని కార్మికుని విషయంలో చెల్లింపదగు నష్టపరిహారముగా ఏదేని పైకమును నియామకుడు డిపాజిటు చేసినయెడల మరియు కమీషనరు అభిప్రాయములో ఆ పైకం చాలనిదైన యెడల, కమీషనరు, తన కారణములను తెలుపుచు వ్రాతమూలకమైన నోటీసు ద్వారా, ఆ నోటీసులో తెలిపిన గడువులోపల అతడు మరికొంత పైకము ఎందుకు డిపాజిటు చేయకూడదో కారణము తెలుపవలసినదిగా నియామకుణ్ని అడుగవచ్చును. ప్రాణాంతకమైన దుర్ఘటన విషయములలో అదనపు డిపాజిటు కోరుటకు కమీషనరుకు అధికారము.

(2) ఆ నియామకుడు కమీషనరుకు తృప్తికలుగునట్లుగ కారణము చూపకున్నచో, కమీషనరు, చెల్లింపదగిన పూర్తి మొత్తమును నిర్ధారణ చేయుచును లోటు మొత్తమును డిపాజిటు చేయవలసినదిగా నియామకుణ్ని కోరుచును అధి నిర్ణయం చేయవలెను.

కమీషనర్ల అధికారములు మరియు ప్రక్రియ.

23. ప్రమాణం చేయించి (ప్రమాణం చేయించుటకై అట్టి కమీషనరుకు ఇందుమూలముగ అధికారమొసగడమైనది) సాక్ష్యము తీసికొనుటకును మరియు సాక్షులు తప్పనిసరిగా హాజరగునట్లు చేయుటకును దస్తావేజుల మరియు ముఖ్యమైన వస్తువులు తప్పనిసరిగ దాఖలగునట్లు చేయుటకును సివిలు ప్రక్రియా స్మృతి, 1908
1908 లోని 5. క్రింద ఒక సివిలు న్యాయస్థానమునకు గల అన్ని అధికారములు కమీషనరుకు ఉండును, మరియు కమీషనరును క్రిమినలు ప్రక్రియా స్మృతి యొక్క 195వ పరిచ్ఛేదము మరియు అధ్యాయము 35 నిమిత్తం ఒక సివిలు న్యాయస్థానముగ భావించవలెను.

పక్షకారుల హాజరీ.

24. (ఒక పక్షకారు సాక్షిగా పరీక్షింపబడుటకై హాజరగుట కానట్టి) ఎవరేని వ్యక్తి కమీషనరు సమక్షమున హాజరుకావలసియున్నపుడు లేక ఏదేని కార్యం చేయవలసియున్నపుడు లేక కమీషనరుకు దరఖాస్తు పెట్టుకొనవలసియున్నపుడు, అట్టి వ్యక్తి తరఫున ఎవరేని న్యాయవాది లేక ఏదేని భీమా కంపెనీ లేక కార్మిక
1948 లోని 63. సంఘం యొక్క ఎవరేని అధికారి లేక ఫ్యాక్టరీల చట్టము, 1948 లోని 8వ
1952 లోని 35. పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) క్రింద, లేక గనుల చట్టము, 1952 యొక్క 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) క్రింద నియమించబడిన ఇన్‌స్పెక్టరు, లేక ఈ విషయంలో రాజ్య ప్రభుత్వముచే నిర్దిష్టపరచబడియుండి, అట్టి వ్యక్తిచే వ్రాత మూలకముగా ప్రాధికారమొసగబడిన ఎవరేని ఇతర అధికారి లేక కమీషనరు అనుజ్ఞతో అట్లు ప్రాధికారము పొందిన ఎవరేని ఇతర వ్యక్తి అట్లు హాజరు కావచ్చును లేక కార్యం చేయవచ్చును లేక దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

సాక్ష్యమును రికార్డుచేయు పద్ధతి.

25. కమీషనరు, ప్రతియొక సాక్షి పరీక్ష జరుగుచుండగా, ఆ సాక్షి ఇచ్చు సాక్ష్యపు సారాంశమును సంగ్రహముగా జ్ఞాపిక వ్రాయవలెను మరియు అట్టి జ్ఞాపికను కమీషనరు స్వయంగా వ్రాసి సంతకము చేయవలెను మరియు అది రికార్డులో భాగముగా ఉండును:

అయితే, కమీషనరు అట్టి జ్ఞాపికను వ్రాయజాలక పోయినచో, అతడు అట్లు వ్రాయజాలక పోవుటకు గల కారణములను వ్రాసియుంచవలెను. మరియు అట్టి జ్ఞాపికను తాను స్వయంగా చెప్పుచు వ్రాయించవలెను; దానిపై సంతకము చేయవలెను. అట్టి జ్ఞాపిక రికార్డులో భాగముగా ఉండును:

అంతేకాక, ఏదేని వైద్య సంబంధ సాక్ష్యమును, శీలైనంతవరకు అతడు చెప్పినది చెప్పినట్లుగ తుచ తప్పకుండ వ్రాయవలెను.

ఖర్చులు.

26. ఒక కమీషనరు సమక్షమున గల ఏదేని చర్యకు అనుషంగికమగు ఖర్చులన్నియు, ఈ చట్టము క్రింద చేసిన నియమములకు లోబడి, కమీషనరు వివేచనానుసారం ఉండును.

కేసులను సమర్పించు అధికారము.

27. కమీషనరు, తాను సబబని తలచినచో, ఏదేని శాసనిక ప్రశ్నను ఉన్నత న్యాయస్థాన నిర్ణయమునకై సమర్పించవచ్చును; అతడు అట్లు సమర్పించినచో అట్టి నిర్ణయము ప్రకారము ఆ ప్రశ్నపై తన నిర్ణయము ఒసగవలెను.

28· (1) నష్టపరిహారముగా చెల్లింపదగిన ఏదేని ఏకరాశి మొత్తమును కరారు ద్వారా అర్ధ-మాసిక చెల్లింపు యొక్క విమోచనగా గాని, అన్యథాగాని సెటిల్ చేసినయెడల, లేక ఏదేని నష్టపరిహారమును ఒక స్త్రీకి, లేక శాసనిక అశక్తతకు లోనైన వ్యక్తికి చెల్లింపదగినదిగా సెటిల్‌చేసినయెడల, దాని జ్ఞాపికను నియామకుడు కమీషనరుకు పంపవలెను; ఆ కమీషనరు ఆ జ్ఞాపిక యదార్థమైనదని తృప్తిచెందిన మీదట దానిని విహితరీతిగా ఒక రిజిస్టరులో వ్రాసియుంచవలెను: కరారుల రిజిస్ట్రీకరణ·

అయితే-

(ఎ) అట్టి ఏ జ్ఞాపికనుగాని, సంబంధించిన పక్షకారులకు కమీషనరు నోటీసు అందజేసి ఏడు దినములు గడవక పూర్వము వ్రాసియుంచరాదు·

(బి) x x x x x x

(సి) కమీషనరు ఎప్పుడైనను రిజిస్టరును సరిదిద్దవచ్చును;

(డి) అర్ధ-మాసిక చెల్లింపు యొక్క విమోచనగాగాని అన్యథాగాని ఏదేని ఏకరాశి మొత్తపు చెల్లింపునుగూర్చిన కరారు, లేక ఒక స్త్రీకి, లేక శాసనిక అశక్తతకులోనైన ఎవరేని వ్యక్తికి చెల్లింపదగిన నష్టపరిహారపు మొత్తమును గూర్చిన కరారు, ఆ మొత్తము చాలినంత లేదను కారణమునుబట్టి కాని, ఆ కరారు కపటముతో, లేక అనుచితమైన ఒత్తిడితో, లేక ఇతర అక్రమ పద్ధతులతో పొందబడినదను కారణమునుబట్టి రిజిస్టరు చేయబడకూడదని కమీషనరుకు కాన్పించినయెడల, అతడు, ఆ కరారు జ్ఞాపికను వ్రాసియుంచుటకు నిరాకరించ వచ్చును, మరియు ఆ కరారు క్రింద అదివరకే చెల్లింపబడిన ఏదేని మొత్తమును గూర్చిన ఉత్తరువుతోసహా, ఆ పరిస్థితులలో న్యాయోచితమని అతడు తలచునట్టి ఉత్తరువు చేయవచ్చును·

(2) ఉపపరిచ్ఛేదం (1) క్రింద రిజిస్టరైనట్టి, నష్టపరిహారము చెల్లింపు కొరకైన కరారు, భారత కాంట్రాక్టు చట్టము, 1872లో గాని తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనంలోగాని ఏమియున్నప్పటికిని, ఈ చట్టము క్రింద అమలుచేయించదగినదైయుండును· 1872 లోని 9·

29· 28వ పరిచ్ఛేదము ననుసరించి రిజిస్టరు చేయవలసిన ఏదేని కరారు జ్ఞాపికను ఆ పరిచ్ఛేదంలో కోరినట్లు కమీషనరుకు పంపనియెడల, నియామకుడు తాను ఈ చట్టపు నిబంధనల క్రింద చెల్లించవలసియున్నట్టి నష్టపరిహారపు పూర్తి మొత్తమును చెల్లించవలసియుండును· మరియు 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1)కి గల వినాయింపులో ఏమియున్నప్పటికిని, కమీషనరు అన్యథా ఆదేశించిననే తప్ప, కరారు క్రిందనైనను అన్యథాయైనను నష్టపరిహార రూపమున కార్మికునకు చెల్లింపబడిన ఏదేని మొత్తములో సగమునకు మించిన మొత్తము పట్టుకొనుటకు అతనికి హక్కువుండదు· కరారు రిజిస్టరు చేయకపోవుట వలని ప్రభావము

30· (1) కమీషనరు ఇచ్చిన ఈ క్రింద తెలిపిన ఉత్తరువులపై ఉన్నత న్యాయస్థానమునకు అపీలు చేసికొననగును, అదేదనగా:- అప్పీళ్ళు·

(ఎ) అర్ధ-మాసిక చెల్లింపు విమోచన రూపమున గాని అన్యథాగాని ఏకరాశి మొత్తమును నష్టపరిహారముగా అధినిర్ణయము చేయు, లేక ఏకరాశి మొత్తమునకై చేయబడు క్లెయిమును పూర్తిగాగాని కొంతగాని తోసివేయు ఉత్తరువు·

(ఎఎ) 4ఎ పరిచ్ఛేదము క్రింద వడ్డీని లేక శాస్తిని అధినిర్ణయము చేయు ఉత్తరువు.

(బి) అర్ధ-మాసిక చెల్లింపు విమోచనను అనుమతించుటకు నిరాకరించు ఉత్తరువు;

(సి) మృత కార్మికుని ఎవరేని ఆశ్రితుల మధ్య నష్టపరిహారమును పంపిణీ చేయుటకు నిబంధనచేయు, లేక అట్టి ఆశ్రితుడనని చెప్పుకొను వ్యక్తి యొక్క ఏదేని క్లెయిమును త్రోసివేయు ఉత్తరువు;

(డి) 12వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) యొక్క నిబంధనల క్రింద నష్టపూర్తి మొత్తమునకైన ఏదేని క్లెయిమును అనుమతించు, లేక త్రోసివేయు ఉత్తరువు; లేక

(ఈ) ఏదేని కరారు జ్ఞాపికను రిజిస్టరు చేయుటకు నిరాకరించు, లేక దానిని రిజిస్టరు చేయు, లేక షరతులకు లోబడి రిజిస్ట్రరు చేయుటకై నిబంధన చేయు ఉత్తరువు:

అయితే, సారభూతమైన శాసనిక ప్రశ్న ఇమిడియున్ననే తప్ప, మరియు ఖండము (బి)లో నిర్దేశించిన ఉత్తరువు కానట్టి ఏదేని ఉత్తరువు విషయములో ప్రశ్నగతమైన మొత్తము మూడు వందల రూపాయల కంటె తక్కువ కాకుండ ఉన్ననే తప్ప, ఏ ఉత్తరువుపైనైనను ఎట్టి అపీలు ఉండదు:

అంతేకాక, కమీషనరు యొక్క నిర్ణయమునకు కట్టుబడియుండుటకు పక్షకారులు అంగీకరించిన సందర్భములో, లేక కమీషనరు యొక్క ఉత్తరువు, పక్షకారులు కుదుర్చుకొనిన కరారును అమలుపరమునదైన సందర్భములో ఎట్టి అపీలు ఉండదు:

అంతేకాక, ఏ ఉత్తరువుపై అపీలు చేయబడినదో ఆ ఉత్తరువు క్రింద చెల్లించవలసిన మొత్తమును తన వద్ద అపీలుదారు డిపాజిటు చేసినాడని కమీషనరు ఇచ్చిన ధ్రువపత్రమును, అపీలు జ్ఞాపనతో జతపరచిననే తప్ప, నియామకుడు ఖండము (ఎ) క్రింద ఎట్టి అపీలును గాని చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదం క్రింద అపీలు కొరకు కాలపరిమితి, అరువది దినములైయుండును.

1908 లోని 9. (3) భారత కాలపరిమితి చట్టము, 1908 లోని 5వ పరిచ్ఛేదపు నిబంధనలు, ఈ పరిచ్ఛేదం క్రింద అప్పీళ్లకు వర్తించదగియుండును.

అపీలు నిర్ణయించబడు వరకు, కొన్ని చెల్లింపులను ఆపియుంచుట.

30ఎ. ఎవరేని నియామకుడు 30వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) యొక్క ఖండము (ఎ) క్రింద అపీలుచేసినయెడల, కమీషనరు తన వద్ద డిపాజిటు చేయబడియున్న ఏదేని మొత్తము యొక్క చెల్లింపును అపీలు నిర్ణయమగు వరకు ఆపియుంచవచ్చును. మరియు ఉన్నత న్యాయస్థానం అట్లు ఆదేశించినచో కమీషనరు అట్టి మొత్తమును అట్లు ఆపియుంచవలెను.

వసూలు.

31. నష్టపరిహారము చెల్లింపు కరారు క్రింద గాని అన్యథాగాని ఈ చట్టము క్రింద ఏ వ్యక్తియైనను చెల్లించవలసిన ఏదేని మొత్తమును కమీషనరు, భూమి

శిస్తు బకాయివలె వసూలు చేయవచ్చును. మరియు కమీషనరును రెవెన్యూ వసూలు చట్టము, 1890 యొక్క అర్థములో ఒక పబ్లికు అధికారిగా భావించవలెను. 1890 లోని 1.

## అధ్యాయము - 4

## నియమములు

32. (1) రాజ్య ప్రభుత్వము ఈ చట్ట ప్రయోజనములను నెరవేర్చుటకై నియమములు చేయవచ్చును. నియమములు చేయుటకు రాజ్య ప్రభుత్వమునకు అధికారము.

(2) ప్రత్యేకించియు, పైన చెప్పబడిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండను, అట్టి నియమములు ఈ క్రింది అన్ని లేక అందులో కొన్ని విషయములకై నిబంధనలు చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) వైద్య ధ్రువపత్రమును జతపరచనపుడు, 6వ పరిచ్ఛేదం క్రింద పునర్విలోకనమునకు దరఖాస్తు ఏ అంతరావధులలో మరియు ఏ షరతులకు లోబడి పెట్టుకొనవచ్చునో విహితము చేయుటకు;

(బి) 11వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) క్రింద ఒక కార్మికుడ్ని ఏ అంతరావధులలో మరియు ఏ షరతులకులోబడి వైద్య పరీక్షకు వెళ్ళవలెనని కోర వచ్చునో విహితము చేయుటకు:

(సి) ఈ చట్టము క్రింది కేసులను పరిష్కరించుటలో కమీషనర్లు, మరియు అట్టి కేసులలో పక్షకారులు అనుసరించవలసిన ప్రక్రియను విహితము చేయుటకు;

(డి) విషయములను మరియు కేసులను ఒక కమీషనరు నుండి మరొక కమీషనరుకు బదిలీ చేయుటకు మరియు అట్టి కేసులలో డబ్బును అట్లు బదిలీ చేయుటను క్రమబద్ధము చేయుటకు;

(ఈ) ఒక కమీషనరు వద్ద నున్న డబ్బు, మృత కార్మికుని ఆశ్రితుల మేలు కొరకు ఏ రీతిగా పెట్టుబడి పెట్టవచ్చునో విహితము చేయుటకు, మరియు అట్లు పెట్టుబడిపెట్టిన డబ్బును ఒక కమీషనరు నుండి మరొక కమీషనరుకు బదిలీ చేయుటకు;

(ఎఫ్) కమీషనర్ల సమక్షమునగల చర్యలలో, మైనర్లు అయినట్టి లేక హాజరుకాజాలనట్టి పక్షకారుల ప్రాతినిధ్యము కొరకు:

(జి) కరారు జ్ఞాపికలను ఏ ప్రరూపములో, మరియు ఏ రీతిగా దాఖలు చేయవలెనో మరియు రిజిష్టరు చేయవలెనో విహితము చేయుటకు;

(హెచ్) అర్థ-మాసిక చెల్లింపుల పునర్విలోకనము కొరకైన దరఖాస్తు లపై నిర్ణయము ఒసగబడువరకు ఆ చెల్లింపులను కమీషనర్లు పూర్తిగాగాని కొంత భాగము గాని ఆపియుంచుటకు;

(ఐ) ఈ చట్టము క్రింది చర్యలలో అనుమతింపదగు ఖర్చుల పట్టికలను (స్కేళ్లను) క్రమబద్ధము చేయుటకు;

(జె) ఈ చట్టము క్రింద ఒక కమీషనరు సమక్షమున గల ఏవేని చర్యల విషయములో చెల్లింపదగు ఫీజును విహితము చేయుటకు మరియు నిర్ధారణ చేయుటకు;

(కె) కమీషనర్లు తమ సమక్షమున గల చర్యల రిజిస్టర్లను మరియు రికార్డులను నిర్వహించుటకు;

(ఎల్) ఏ కోవలకు చెందిన నియామకులు 10వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదం (3) క్రింద నోటీసు పుస్తకములను నిర్వహించవలెనో అట్టి నోటీసు పుస్తకములు ఏ ప్రరూపంలో ఉండవలెనో విహితము చేయుటకు;

(యం) పరిచ్ఛేదము 10ఎ క్రింద నియామకులు సమర్పించవలసిన వివరణల ప్రరూపమును విహితము చేయుటకు;

(యన్) పరిచ్ఛేదము 10బిలో నిర్దేశించిన రిపోర్టును ఏ కేసులలో కమీషనరుకు కాక ఇతర ప్రాధికారికి పంపవచ్చునో విహితము చేయుటకు;

(ఓ) ఈ చట్టము యొక్క సంక్షిప్తులను విహితము చేయుటకు మరియు అట్టి సంక్షిప్తులు గల నోటీసులను ప్రదర్శించవలెనని నియామకులను కోరుటకు;

(పి) వృత్తి జన్య రోగములుగా నిర్దిష్టపరచిన రోగముల విషయంలో ఏ రీతిగా రోగనిర్ధారణ చేయవచ్చునో విహితము చేయుటకు;

(క్యు) ఈ చట్టము యొక్క ఏవేని ప్రయోజనముల కొరకు రోగములు ఏ రీతిగా ధృవీకరించవచ్చునో విహితము చేయుటకు;

(ఆర్) అశక్తతను ఏ రీతిగా మరియు ఏ ప్రమాణములనుబట్టి నిర్ధారణ చేయవచ్చునో విహితము చేయుటకు.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే రాజ్య శాసనమండలి సమక్షమున ఉంచవలెను.

33. (నియమములు చేయుటకు స్థానిక ప్రభుత్వమునకు అధికారము) అ.అ. 1937 ద్వారా రద్దు చేయడమైనది.

నియమముల ప్రచురణ.

34. (1) నియమములు చేయుటకు 32వ పరిచ్ఛేదము ద్వారా ఒసగిన అధికారం, ఆ నియమములను ముందుగా ప్రచురించవలెనను షరతుకు లోబడి యుండును.

(2) 32వ పరిచ్ఛేదం క్రింద చేయుటకు ప్రతిపాదించిన నియమముల ముసాయిదా ఏ తేదీకి పిమ్మట పర్యాలోచనలోనికి తీసుకొనబడునని, సాధారణ ఖండముల చట్టము, 1897 యొక్క 23వ పరిచ్ఛేదపు, ఖండం (3) ననుసరించి నిర్దిష్టపరచబడునో ఆ తేదీ, ప్రతిపాదించిన నియమముల ముసాయిదాను అందరి ఎరుకకొరకు ప్రచురించిన తేదీ నుండి మూడు మాసములకు తక్కువకానిదై యుండవలెను.

1897 లోని 10.

(3) అట్లు చేయబడిన నియమములను రాజపత్రములో ప్రచురించవలెను; అట్లు ప్రచురించిన మీదట అవి ఈ చట్టములో అనుశాసనం చేసియుండిన ఎట్లో అట్లే అమలు కలిగియుండును.

35. (1) ఏదేని విదేశములో నివసించుచున్న, లేక నివసించబోవుచున్న ఎవరేని వ్యక్తికి ఇప్పించబడినద్కొ లేక రావలసిద్కొ ఈ చట్టము క్రింద కమీషనరు వద్ద డిపాజిటు చేయబడిన మొత్తమును అట్టి విదేశమునకు బదిలీ చేయుటకు, మరియు ఏదేని రాజ్యములో నివసించుచున్న, లేక నివసించబోవుచున్న ఎవరేని వ్యక్తికి ఇప్పించబడినద్కొ లేక రావలసినద్కొ ఏదేని విదేశములో కార్మికుల నష్ట పరిహారమునకు సంబంధించిన శాసనము క్రింద డిపాజిటు చేయబడిన ఏదేని మొత్తమును ఏదేని రాజ్యములో తీసికొనుటకు, పంపిణీ చేయుటకు మరియు నిర్వహించుటకు, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును: నష్టపరిహారముగా చెల్లింపబడిన డబ్బు బదిలీ కొరకు ఇతర దేశములతో చేసికొనిన ఏర్పాట్లను అమలుజరుపుటకు నియమములు.

అయితే, ప్రాణాంతక దుర్ఘటనల విషయములో ఈ చట్టము క్రింద డిపాజిటు చేసిన ఏ పైకమునుగాని, ఆ పైకమును తీసికొనిన కమీషనరు 8వ పరిచ్ఛేదపు, ఉపపరిచ్ఛేదము (4) మరియు (5) యొక్క నిబంధనల క్రింద దాని పంపిణీని మరియు భాగ నిర్ణయమును నిర్ధారణ చేయుచు ఉత్తరువు చేసిననే గాని, సంబంధిత నియామకుని సమ్మతి లేకుండ అట్లు బదిలీ చేయరాదు.

(2) కమీషనరు వద్ద డిపాజిటు చేసిన డబ్బును ఈ పరిచ్ఛేదం క్రింద చేసిన నియమముల ననుసరించి అట్లు బదిలీ చేసినయెడల, కమీషనరు వద్ద డిపాజిట్టైన నష్టపరిహారమును కమీషనరు పంపిణీ చేయుట గురించి ఈ చట్టములో వేరొకచోట గల నిబంధనలు, అట్టి ఏదేని డబ్బు విషయమున వర్తించకుండును.

36. ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వము చేసిన ప్రతినియమమును దానిని చేసిన పిమ్మట వీలైనంత శీఘ్రముగా, పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినములు ఒకే అధివేశనములో గాని వరుసగా వచ్చు రెండు లేక అంతకు ఎక్కువ అధివేశనములలోగాని చేరియుండవచ్చును; పైన చెప్పిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో, లేక ఆ నియమమును చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట, ఆ నియమము అట్లు మార్చిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును, లేక సందర్భానుసారముగా ప్రభావరహితమైయుండును; అయినప్పటికిని, ఏదేని మార్పుగాని, రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము క్రింద చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు. కేంద్ర ప్రభుత్వము చేసిన నియమములను పార్లమెంటు సమక్షమున ఉంచుట.

## అనుసూచి I

(పరిచ్ఛేదములు 2 (1) మరియు 4 చూడుము)

| క్రమ సంఖ్య | క్షతి వివరణ | | కోల్పోయిన సంపాదన సామర్థ్యము యొక్క శాతము |
|---|---|---|---|
| | **భాగము I** | | |
| | **శాశ్వతమైన పూర్తి అశక్తత కలిగించునవిగా భావించిన క్షతుల సూచి** | | |
| 1. | రెండు చేతులను కోల్పోవుట, లేక పైభాగములో విచ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 100 |
| 2. | ఒక హస్తము మరియు ఒక పాదమును కోల్పోవుట | .. | 100 |
| 3. | కాలు, లేక తొడ నుండి ద్వంద్వ విచ్ఛేదన (డబుల్ ఆంపుటేషన్) లేక ఒక వైపు కాలు, లేక తొడ నుండి విచ్ఛేదన (ఆంపుటేషన్) మరియు ఇతర పాదమును కోల్పోవుట. | .. | 100 |
| 4. | కనుచూపు తప్పనిసరి అయినట్టి పనిని క్లెయిముదారు చేయలేకపోవునంతగ చూపును కోల్పోవుట. | .. | 100 |
| 5. | ముఖము పూర్తిగా వికృతమైపోవుట, రూపము తీవ్రముగా చెడుట. | .. | 100 |
| 6. | పూర్తిగా చెవుడు | .. | 100 |
| | **భాగము II** | | |
| | **శాశ్వత పాక్షిక అశక్తత కలిగించునవిగా భావించిన క్షతుల సూచి** | | |
| | విచ్ఛేదన (ఆంపుటేషన్) కేసులు – పై అవయవములు రెండు చేతులలో ఏదేని చేయి. | | |
| 1. | భుజము కీలు నుండి ఆంపుటేషన్ | .. | 90 |
| 2. | అక్రోమియన్ కొస నుండి 8" తక్కువగల మొండెములో భుజము క్రింద విచ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 80 |
| 3. | ఓలెక్రానాన్ కొస క్రింద నాలుగున్నర కంటె తక్కువగల అక్రోమ్యన్ కొస నుండి 8" నుండి విచ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 70 |
| 4. | ఒక చేయి, లేక ఒక చేతి బొటనవ్రేలును మరియు నాలుగు వ్రేళ్లను కోల్పోవుట, లేక ఒలెక్రానాన్ కొస క్రింద 4½" నుండి విచ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 60 |
| 5. | బొటనవ్రేలును కోల్పోవుట | .. | 30 |

| క్రమ సంఖ్య | క్షతి వివరణ | | కోల్పోయిన సంపాదన సామర్థ్యము యొక్క శాతము |
|---|---|---|---|
| 6. | బొటనవ్రేలు మరియు దాని మెటకార్పాల్ ఎముకను కోల్పోవుట | .. | 40 |
| 7. | ఒక చేతిలో నాలుగు వ్రేళ్లను కోల్పోవుట | .. | 50 |
| 8. | ఒక చేతిలో మూడు వ్రేళ్లను కోల్పోవుట | .. | 30 |
| 9. | ఒక చేతిలో రెండు వ్రేళ్లు కోల్పోవుట | .. | 20 |
| 10. | బొటనవ్రేలి చివరి ఎముకను కోల్పోవుట | .. | 20 |
| | **విచ్ఛేదన (ఆంపుటేషన్) కేసులు క్రింది అవయవములు** | | |
| 11. | చివరకు మొండెములు ఉండునట్లు రెండు పాదములు విఛ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 90 |
| 12. | (అరకాలు మరియు కాలివేళ్ల కీలుకు) (మెటటార్సో ఫాలాంజయల్ జాయింటుకు) దగ్గరగా రెండు పాదముల నుండి విచ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 80 |
| 13. | మెటటార్సో పాలాంటియల్ జాయింటులో నుండి రెండు పాదముల వ్రేళ్లన్నియు పోవుట | .. | 40 |
| 14. | ప్రాక్సిమల్ ఇంటర్-పాలాంజియల్ జాయింటుకు దగ్గరగా రెండు పాదముల వ్రేళ్లను కోల్పోవుట | .. | 30 |
| 15. | ప్రాక్సిమల్ ఇంటర్ ఫాలాంజియల్ జాయింటుకు దూరముగా రెండు పాదముల వ్రేళ్లను కోల్పోవుట | .. | 20 |
| 16. | తుంటి దగ్గర విఛ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 90 |
| 17. | తొడ యొక్క పెద్ద ఎముక (గ్రేట్ ట్రొన్‌చాంటర్) కొస నుండి కొలచినచో మొండెము 5" పొడవుకు మించకుండ తుంటి క్రింద విచ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 80 |
| 18. | తొడ యొక్క పెద్ద ఎముక (గ్రేట్ ట్రొన్‌చాంటర్) కొస నుండి కొలచినచో మొండెము 5" పొడవుకు మించునట్లు, కాని తొడ మధ్యభాగము దాటకుండ తుంటి క్రింద విచ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 70 |
| 19. | తొడ మధ్యభాగము నుండి క్రిందికి మోకాలు క్రింద 3½" వరకు విఛ్ఛేదన (ఆంపుటేషన్) | | 60 |
| 20. | మొండెము 3½" ఉండునట్లు గాని 5" కు మించకుండ మోకాలు క్రింద విఛ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 50 |
| 21. | మొండెము 5" మించి ఉండునట్లు మోకాలు క్రింద విచ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 40 |

| క్రమ సంఖ్య | క్షతి వివరణ | | కోల్పోయిన సంపాదన సామర్థ్యము యొక్క శాతము |
|---|---|---|---|
| 22. | కాలుచివర మొండెమగునట్లు ఒక పాదము యొక్క విచ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 30 |
| 23. | మెటాటార్సో ఫాలాంజియల్ జాయింటుకు దగ్గరగా ఒక పాదములో నుండి విచ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 30 |
| 24. | మెటాటార్సో ఫాలాంజియల్ జాయింటులో నుండి ఒక పాదము యొక్క అన్ని వ్రేళ్ళుపోవుట | .. | 20 |
| | **ఇతర క్షతులు** | | |
| 25. | ఎట్టి వికారములు లేకుండ, ఒక కన్నుపోయి రెండవ కన్ను మామూలుగా ఉండుట | .. | 40 |
| 26. | ఎట్టి వికారములు లేకుండ ఒక కన్ను చూపుపోయి, లేక కన్నుగుడ్డు రూపము చెడి రెండవ కన్ను మామూలుగా ఉండుట | .. | 30 |
| | ఈ క్రింద తెలిపినవిపోవుట:- | | |
| | **(ఎ) కుడి, లేక ఎడమ చేతి వ్రేళ్ళు చూపుడు వ్రేలు** | | |
| 27. | మొత్తము | .. | 14 |
| 28. | రెండు ఎముకలు | .. | 11 |
| 29. | ఒక ఎముక | .. | 9 |
| 30. | ఎముక పోకుండ కొస యొక్క గిలోటిన్ విచ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 5 |
| | **నడిమ వ్రేలు** | | |
| 31. | మొత్తము | .. | 12 |
| 32. | రెండు ఎముకలు | .. | 9 |
| 33. | ఒక ఎముక | .. | 7 |
| 34. | ఎముక పోకుండ కొస యొక్క గలోటిన్స్ విచ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 4 |
| | **ఉంగరపు వ్రేలు లేక చిటికెన వ్రేలు** | | |
| 35. | మొత్తము | .. | 7 |
| 36. | రెండు ఎముకలు | .. | 6 |
| 37. | ఒక ఎముక | .. | 5 |
| 38. | ఎముక పోకుండ కొసయొక్క గిలోటిన్ విచ్ఛేదన (ఆంపుటేషన్) | .. | 2 |

| క్రమ సంఖ్య | క్షతి వివరణ | కోల్పోయిన సంపాదన సామర్థ్యము యొక్క శాతము |
|---|---|---|
| | <u>బి. కుడి, లేక ఎడమ పాదము యొక్క వ్రేళ్ళు బొటనవ్రేలు</u> | |
| 39. | మెటటార్సో ఫాలాంజియల్ జాయింటులో నుండి .. | 14 |
| 40. | భాగము – కొంత ఎముకపోవుట .. | 3 |
| | <u>ఏదేని ఇతర వ్రేలు</u> | |
| 41. | మెటటార్సో ఫాలాంజియల్ జాయింటులో నుండి .. | 3 |
| 42. | భాగము – కొంత ఎముక పోవుట .. | 1 |
| | <u>బొటనవ్రేలు తప్ప, ఒక పాదము యొక్క రెండు వ్రేళ్ళు</u> | |
| 43. | మెటటార్సో ఫాలాంజియల్ జాయింటులో నుండి .. | 5 |
| 44. | భాగము – కొంత ఎముక పోవుట .. | 2 |
| | <u>బొటనవ్రేలు తప్ప – ఒక పాదము యొక్క మూడు వ్రేళ్ళు</u> | |
| 45. | మెటటార్సో ఫాలాంజియల్ జాయింటులో నుండి .. | 6 |
| 46. | భాగము – కొంత ఎముక పోవుట .. | 3 |
| | <u>బొటనవ్రేలు తప్ప – ఒక పాదము యొక్క నాలుగు వ్రేళ్ళు</u> | |
| 47. | మెటటార్సో పాలాంజియల్ జాయింటులో నుండి .. | 9 |
| 48. | భాగము – కొంత ఎముక పోవుట .. | 3 |

<u>గమనిక</u>:– ఈ అనుసూచిలో నిర్దేశించిన ఏదేని అవయవము, లేక భాగము సంపూర్ణముగ మరియు శాశ్వతముగ నిరుపయోగమగుట, ఆ అవయవము లేక భాగము పోవుటకు సమానముగ భావించవలెను.

<u>అనుసూచి – II</u>

(పరిచ్ఛేదములు 2 (1) (యన్) చూడుము)

<u>పరిచ్ఛేదము 2 (1) (యన్) యొక్క నిబంధనలకు లోబడి, కార్మికుల నిర్వచనములో చేర్చిన వ్యక్తుల సూచి</u>

పరిచ్ఛేదము 2 (1) (యన్) యొక్క భావపరిధిలో, మరియు ఆ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి ఈ క్రింద తెలిపిన వ్యక్తులు కార్మికులు, అనగా:–

(i) ఒక గుమాస్తా హోదాలో గాని ఒక రైల్వేలో గాని కాకుండ అన్యథా ఒక లిఫ్టు లేక ఆవిరితో లేక ఇతర యాంత్రిక శక్తితో, లేక విద్యుచ్ఛక్తితో నడిచెడి వాహనమును నడుపుటకు, లేక నిర్వహణకు సంబంధించి, లేక అట్టి ఏదేని వాహనములో సరుకులు ఎక్కించుటకు, లేక దించుటకు సంబంధించి నియుక్తుడైన వ్యక్తి; లేక

1948 లోని 63. (ii) ఒక గుమాస్తా హోదాలో కాకుండ అన్యథా, ఏ ఆవరణలో, లేక అందలి ప్రాంగణములో ఫ్యాక్టరీల చట్టము, 1948 లోని 2వ పరిచ్ఛేదపు, ఖండము (కే)లో నిర్వచింపబడినట్లు ఏదేని వినిర్మాణ ప్రక్రియ సాగించబడుచుండునో అట్టి ఏదేని ఆవరణలో లేక ప్రాంగణములలో లేక అట్టి ఏదేని వినిర్మాణ ప్రక్రియకు, లేక చేయబడిన వస్తువుకు అనుషంగికమైనదియు, లేక దానికి సంబంధించినదియు ఆవిరి, నీరు లేక ఇతర యాంత్రిక శక్తిగాని విద్యుచ్ఛక్తి గాని ఉపయోగించెడిదియు అయినట్టి అది, ఎటువంటిదైనను ఏదేని రకపు పనిలో – అట్టి పనికై అట్టి ఆవరణ, లేక ప్రాంగణములోనే నియమించబడినను లేకున్నను – నియుక్తుడైన వ్యక్తి, లేక

(iii) ఇరవై లేక అంతకెక్కువ మంది వ్యక్తులు నియమించబడి యున్నట్టి ఏదేని ఆవరణలో లేక ప్రాంగణములో ఏదేని వస్తువును, లేక ఏదేని వస్తువు యొక్క భాగమును చేయుటకు, మార్చుటకు, మరమ్మతు చేయుటకు, అలంకరించుటకు, లేక తుదిమెరుగులు దిద్దుటకు, లేక అన్యథా దానిని ఉపయోగించుటకు, రవాణా చేయుటకు, లేక విక్రయించుటకు అనుకూలముగా మార్చుటకై నియుక్తుడైన వ్యక్తి;

<u>విశదీకరణ</u>:– ఈ ఖండ ప్రయోజనము కొరకు, అట్టి ఆవరణల, లేక ప్రాంగణముల వెలుపల నియుక్తులైనను, ఏదేని వస్తువును, లేక ఏదేని వస్తువు యొక్క భాగమును చేయుటకు, మార్చుటకు, మరమ్మతు చేయుటకు, అలంకరించుటకు, లేక తుదిమెరుగులు దిద్దుటకు, లేక అన్యథా దానిని ఉపయోగించుటకు, రవాణాచేయుటకు, లేక విక్రయించుటకు అనుకూలముగా మార్చుటకు అనుషంగికమైన, లేక అందుకు సంబంధించిన పనిలో నియుక్తులైన వ్యక్తులను, అట్టి ఆవరణలు, లేక ప్రాంగణములలో నియుక్తులైనట్లు భావించవలెను; లేక

(iv) నియామకుని వ్యాపారమునకు లేక వర్తకమునకు సంబంధించి పేలుడు పదార్థములను తయారుచేయుటలో లేక సంభాళించుట (హ్యాండ్లింగు)లో నియుక్తుడైన వ్యక్తి; లేక

1952 లోని 35. (v) గనుల చట్టము, 1952 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండం (జె)లో నిర్వచించినట్లు ఏదేని గనిలో ఏదేని త్రవ్వకపు పనిలో, లేక గుమాస్తా పని కానటువంటి ఏదేని గని త్రవ్వకపు పనికి లేక తీసిన ఖనిజమునకు అనుషంగికమైన, లేక దానికి సంబంధించిన ఏదేని ఇతర రకపు పనిలో, లేక నేల క్రింద చేయబడు ఎటువంటి రకపుదైనను ఏదేని పనిలో నియుక్తుడైన వ్యక్తి; లేక

(vi) (ఎ) పూర్తిగాగాని, కొంతగాని ఆవిరితో, లేక ఇతర యాంత్రిక శక్తితో, లేక విద్యుచ్ఛక్తితో నడిచెడి లేక అట్లు నడుచుచున్న ఒక ఓడతో లాగబడు లేక లాగబడుటకు ఉద్దేశింపబడిన ఏదేని ఓడయొక్క, లేక

(బి) నికర టన్నుల భారము అయిదు టన్నులు, లేక అంతకు మించియున్నట్టి ఉపఖండం (ఎ)లో చేర్చబడని ఏదేని ఓడ యొక్క లేక

(సి) తెరవాపలు విప్పి మాత్రమే సముద్రయానమునకు ప్రాంతము ఏర్పాటు చేయబడినట్టి, ఉపఖండం (ఎ), లేక ఉపఖండ౦ చేర్చబడని ఏదేని సముద్రగామి ఓడ యొక్క

మాస్టరుగా, లేక నావికుడుగా నియుక్తుడైన వ్యక్తి; లేక

(vii) ఈ క్రింది ప్రయోజనములకై నియుక్తుడైన వ్యక్తి:-

(ఎ) తాను దేనికి మాస్టరుకాడో, లేక దేని నావికాసమూహ సభ్యుడుకాడో, అట్టి ఏదేని ఓడలో, సరుకులు ఎక్కించుట, దింపుట, దా ఇంధనము నింపుట, దానిని నిర్మించుట, మరమ్మతు చేయుట, కూలగొట్టు, శుభ్రము చేయుట లేక పెయింటు చేయుట, లేక భారత ఓడ రేవుల చట్టము, 19 క్రిందికి వచ్చు ఏదేని ఓడరేవు హద్దులలో, ఏదేని జలయానము నుండి దించబ లేక అందులోనికి ఎక్కించబడిన సరుకులను సంభాళించుట (హాండ్లింగు) ర రవాణా చేయుట; లేక

(బి) జలబంధము (లాకు)లో నుండి ఓడను లాగుట

(సి) ఓడరేవు వాల్ బెర్తుల దగ్గర, లేక వారధి (పయరు)లో ఓడలను లంగరు వేయుట, మరియు లంగరు తీయుట; లేక

(డి) జలయానములు డ్రై డాకులో ప్రవేశించినపుడు, బయటికి పోవునపుడు డ్రైడాకు కాయిజానులను తొలగించుట, లేక తిరిగి పెట్టుట; లేక

(ఇ) అత్యవసర పరిస్థితిలో ఏదేని జలయానమును డాకుచేయుట, లేక డాకు నుండి తీయుట; లేక

(ఎఫ్) స్పయసింగు కొయరు స్ప్రింగులు మరియు చెక్స్పైరుల్ల తయారుచేయుట, లాకుస్సైడులపై లోతు గుర్తులు (రంగువేయుట) ఆవశ్యకమై నపుడెల్లను ఫెండర్లను తిరిగి పెట్టుట, గ్యాంగువేల ల్యాషింగు, ప్రమాణముల మేరకు రక్షక పరికరములను (లైఫ్‌బోయిస్‌ను) లేక అటువంటి రకపు ఏదేని ఇతర పనిని నిర్వహించుట; లేక

(జి) ఓడ లైనును వార్ఫుకు తెచ్చుటకు చిన్న పడవల (జోలిపడవల)పై ఏదేని పని; లేక

(viii) ఈ క్రింది వాటి నిర్మాణము, నిర్వహణ, మరమ్మతు లేక కూలగొట్టుటకు నియుక్తుడైన వ్యక్తి; అనేవనగా:-

(ఎ) నేల మట్టముపైన ఎత్తులో ఒక అంతస్తు కంటె ఎక్కువ నేల మట్టము నుండి పైకప్పు వరకు పండ్రెండు అడుగులు లేక అంతకెక్కువ ఎత్తు ఉండునట్లు డిజైన్ చేయబడిన లేక అంత ఎత్తువున్న లేక ఉండిన భవనము; లేక

(బి) అట్టడుగు నుండి అంతటికంటె ఎత్తుగానున్న (బిందువు) వరకు పండ్రెండు అడుగులు, లేక అంతకెక్కువ ఎత్తు ఉన్న ఏదేని డాము, లేక కట్ట; లేక

(సి) ఏదేని రోడ్డు, వంతెన, సొరంగము, లేక కాలువ, లేక

(డి) ఏవేని ఓడల ఆశ్రయములతోసహా ఏదేని వార్ఫు, క్వే, సముద్రపు గోడ, లేక ఇతర సముద్ర సంబంధ నిర్మాణము; లేక

(ix) ఏదేని తంతి, లేక టెలిఫోను లైను, లేక స్తంభము, లేక ఏదేని శిరోపరి (ఓవర్‌హెడ్) విద్యుచ్ఛక్తి (ఎలక్ట్రిక్) లైను, లేక కేబుల్, లేక స్తంభము, లేక గుంజ, లేక దాని కొరకు ఫిట్టింగులు మరియు స్థావరములను (ఫిక్చర్లను) ఏర్పాటు చేయుట, నిర్వహించుట, మరమ్మతు చేయుట లేక తీసివేయుటలో నియుక్తుడైన వ్యక్తి; లేక

(x) ఒక గుమాస్తా హోదాలో కాకుండ అన్యథా, ఏదేని రజ్జుమార్గము (ఏరియల్ రోప్వే) కాలువ, పైపులైను, లేక మురికి కాలువ నిర్మాణము, పని చేయించుట (వర్కింగు) మరమ్మతు, లేక కూలగొట్టుటకు నియుక్తుడైన వ్యక్తి; లేక

(xi) ఏదేని అగ్నిమాపక దళములో నియుక్తుడైన వ్యక్తి; లేక

(xii) రైల్వే పాలకవర్గంతో చేసికొనిన కాంట్రాక్టును పూర్తిచేయుచున్న
ఎవరేని వ్యక్తిచే, నేరుగాగాని ఒక సబ్‌కాంట్రాక్టరు ద్వారా గాని, భారత రైల్వే
1890 లోని 9. చట్టము, 1890 యొక్క 3వ పరిచ్ఛేదములోని ఖండము (4) మరియు 148వ
పరిచ్ఛేదపు, ఉపపరిచ్ఛేదం (1)లో నిర్వచింపబడినట్లు ఒక రైల్వేపై నియుక్తుడైన
వ్యక్తి; లేక

(xiii) రైల్వే తపాల సేవలో ఒక ఇన్‌స్పెక్టరుగా, తపాల రక్షకుడు (గార్డు)గా, వేరుచేయు వ్యక్తి (సార్టరు)గా, లేక వ్యాన్‌ప్యూన్‌గా, లేక ఒక తంతి సంకేతకుడు (టెలిగ్రాఫిస్టు)గా, లేక ఒక తపాల, లేక రైల్వే సిగ్నలరుగా నియుక్తుడైన వ్యక్తి, లేక భారత తపాల మరియు తంతి శాఖలో మామూలుగా బయట తిరుగవలసిన పని ఉండు ఏదేని ఉపజీవికలో నియుక్తుడైన వ్యక్తి; లేక

(xiv) ఒక గుమాస్తా హోదాలో కాకుండ అన్యథా, సహజ పెట్రోలియం, లేక సహజ గ్యాసును వెలికితీయు క్రియలకు సంబంధించి నియుక్తుడైన వ్యక్తి; లేక

(xv) విస్ఫోటనపు పనులు చేయు ఏదేని ఉపజీవికలో నియుక్తుడైన వ్యక్తి;

(xvi) పూర్వపు పండ్రెండు మాసములలో ఏ ఒక దినముననైనను ఇరువది అయిదుగురికి మించిన వ్యక్తులు నియమించబడినట్టి, లేక పేలుడు పదార్థములు ఉపయోగించబడినట్టి, లేక ఎత్తు స్థలము నుండి అట్టడుగు స్థలము వరకు పండ్రెండు అడుగులకు మించి లోతు ఉన్నట్టి ఏదేని త్రవ్వకపు పనిచేయుటలో నియుక్తుడైన వ్యక్తి;

(xvii) పది మంది కంటె ఎక్కువ వ్యక్తులను కొనిపోవుటకు వీలున్న ఏదేని ఫెరీ పడవను నడుపుటలో, నియుక్తుడైన వ్యక్తి; లేక

(xviii) ఏలకులు, సింకోనా, కాఫీ, రబ్బరు, లేక తేయాకు పండించుటకై నిర్వహించబడుచుండి, పూర్వపు పండ్రెండు మాసములలో ఏ ఒక దినముననైనను దానితో ఇరువై అయిదుగురు లేక అంతకెక్కువ మంది అట్లు నియమించబడినట్టి ఏదేని ఎస్టేటుపై ఒక గుమాస్తాగా కాకుండ ఇతర హోదాలో నియుక్తుడైన వ్యక్తి; లేక

(xix) ఒక గుమాస్తా హోదాలో కాకుండ అన్యథా, విద్యుచ్ఛక్తి ఉత్పాదన రూపాంతరణ (ట్రాన్సుఫార్మింగు), లేక సరఫరాలో లేక గ్యాసు ఉత్పాదన లేక సరఫరా ఒక గుమాస్తాగా కాకుండ ఇతర హోదాలో నియుక్తుడైన వ్యక్తి; లేక

(xx) భారత లైటుహౌజు చట్టము, 1927 యొక్క 2వ పరిచ్ఛేదము లోని ఖండము (డి)లో నిర్వచింపబడినట్లు ఒక లైటు హౌజులో నియుక్తుడైన వ్యక్తి; లేక 1927 లోని 7.

(xxi) సార్వజనిక ప్రదర్శనకై ఉద్దేశించబడిన చలనచిత్రముల నిర్మాణము లలో లేక అట్టి చిత్రముల ప్రదర్శనలో నియుక్తుడైన వ్యక్తి; లేక

(xxii) ఏనుగుల, లేక వన్యమృగముల శిక్షణ, పోషణ, లేక వాటితో పనిచేయించుటకు నియుక్తుడైన వ్యక్తి; లేక

(xxiii) తాటిచెట్లు గీయుట, లేక చెట్లు పడగొట్టుట, లేక మొద్దులుగా నరుకుట, లేక దేశీయ జలమార్గము ద్వారా కలప రవాణా చేయుట, లేక అడవి అగ్ని ప్రమాదములను నియంత్రించుటలో లేక అగ్నిని చల్లార్చుటలో నియుక్తుడైన వ్యక్తి; లేక

(xxiv) ఏనుగులను లేక ఇతర వన్య మృగములను పట్టుకొను, లేక వేటాడు క్రియలో నియుక్తుడైన వ్యక్తి; లేక

(xxv) నీటిలో మునుగు ఈతగాడుగా నియుక్తుడైన వ్యక్తి; లేక

(xxvi) ఈ క్రింద తెలిపిన వాటిలో, లేక వాటి ప్రాంగణములలో సరుకుల సంభాళింపు (హ్యాండిలింగు) లేక రవాణాలో నియుక్తుడైన వ్యక్తి:-

(ఎ) సరుకులు నిలువ చేయబడియుండెడిదై అందు పూర్వపు పండ్రెండు మాసములలో ఏ ఒక దినముననైనను పది లేక అంతకెక్కువ మంది వ్యక్తులు అట్లు నియుక్తులైనట్టి ఏదేని భాండాగారము, లేక ఇతర స్థానము; లేక

(బి) పూర్వపు పండ్రెండు మాసములలో ఏ ఒక దినముననైనను ఏబది లేక అంతకెక్కువ మంది వ్యక్తులు అందు అట్లు నియుక్తులైనట్టి ఏదేని మార్కెట్టు; లేక

(xxvii) రేడియం, లేక ఎక్స్‌రే ఉపకరణములను సంభాళించ (హ్యాండిలుచేయ) వలసియుండు మరియు చేతితో పనిచేయవలసియుండు, లేక రేడియో ఆక్టివు పదార్థములను తాకవలసియుండు ఏదేని ఉపజీవికలో, నియుక్తుడైన వ్యక్తి; లేక

(xxviii) భారత వాయుయాన చట్టము, 1934 యొక్క 2వ పరిచ్ఛేదంలో నిర్వచింపబడినట్లు ఏదేని వాయుయానం యొక్క నిర్మాణము, తయారు చేయడం, విడదీయడంలో, నడపడంలో, లేక నిర్వహణలో లేక అందుకు సంబంధించి నియుక్తుడైన వ్యక్తి; లేక 1934 లోని 22.

(xxix) ట్రాక్టర్లతో, లేక ఆవిరి, లేక ఇతర యాంత్రిక శక్తి, లేక విద్యుచ్ఛక్తి ద్వారా నడుపబడు ఇతర యంత్రములతో వ్యవసాయము చేయుటలో నియుక్తుడైన వ్యక్తి; లేక

(xxx) ఒక గుమాస్తా హోదాలో కాకుండా, అన్యథా, ఏదేని గొట్టపు బావి నిర్మాణము, పనిచేయించుట, మరమ్మతు, లేక నిర్వహణలో ఒక గుమాస్తాగా కాకుండ ఇతర హోదాలో నియుక్తుడైన వ్యక్తి; లేక

(xxxi) ఏదేని భవనములో విద్యుచ్ఛక్తి ఫిట్టింగుల నిర్వహణ, మరమ్మతు లేక నవీకరణలో నియుక్తుడైన వ్యక్తి; లేక

(xxxii) సర్కసులో నియుక్తుడైన వ్యక్తి.

విశదీకరణ:- ఈ అనుసూచిలో ఏదేని ఒక కేసులో "పూర్వపు పండ్రెండు మాసములు", అను పదబంధము, అట్టి కేసులో దుర్ఘటన సంభవించిన దినముతో అంతమగు పండ్రెండు మాసములకు సంబంధించినదైయుండును.

## అనుసూచి III

(పరిచ్ఛేదము 3 చూడుము)

### వృత్తి జన్య రోగముల సూచి

| క్రమ సంఖ్య | వృత్తి సంబంధమైన రోగము | ఉద్యోగము |
|---|---|---|
| | **భాగము - ఏ** | |
| 1. | ప్రత్యేకముగా మలినపరచు ముప్పుగల ఏదేని ఉపజీవికలో సంక్రమించిన సంక్రామక లేక పరాన్నజీవి రోగములు. | (ఏ) ఆరోగ్యమును గురిచేయు అన్ని పనులు లేక ప్రయోగశాల పని;<br>(బి) పశువైద్య సంబంధమైన పనికి గురిచేయు అన్ని పనులు;<br>(సి) జంతువులను, జంతువుల మృత కళేబరములను లేక, అట్టి మృత కళేభరముల భాగమును లేక జంతువులచే లేక జంతువుల మృత కళేభరములచే మలినమైన వాణిజ్య సరుకులను సంభాళించుటకు (హేండిల్‌చేయుటకు) సంబంధించిన పని.<br>(డి) ప్రత్యేకముగా మలినపరచు ముప్పుగల ఇతర పని. |

| క్రమ సంఖ్య | వృత్తి సంబంధమైన రోగము | ఉద్యోగము |
| --- | --- | --- |
| 2. | సంపీడిత వాయువులో పని చేయుట వలన కలిగిన రోగము. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 3. | సీసమువలన గాని దాని విషయుక్త మిశ్రమము వలన గాని కలిగిన రోగములు | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 4. | నైట్రస్ పొగలవలన జరిగిన విష ప్రయోగము. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 5. | సేంద్రియ భాస్వర మిశ్రమము వలన జరిగిన విష ప్రయోగము. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |

<u>భాగము – బి</u>

| క్రమ సంఖ్య | వృత్తి సంబంధమైన రోగము | ఉద్యోగము |
| --- | --- | --- |
| 1. | భాస్వరము వలన గాని దాని విషయుక్త మిశ్రమముల వలన కలిగిన రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 2. | పాదరసము వలన గాని దాని విషయుక్త మిశ్రమముల వలన గాని కలిగిన రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 3. | బెంజీన్ వలన గాని దాని అనురూప విషయుక్త వస్తువుల వలన గాని కలిగిన రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 4. | బెంజీన్ యొక్క నైట్రో మరియు అమిడో విషయుక్త ఉత్పత్తి వలన గాని దాని అనురూప వస్తువుల వలన గాని కలిగిన రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 5. | క్రోమియము వలన గాని దాని విషయుక్త మిశ్రమముల వలన గాని కలిగిన రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 6. | పాషాణము (అర్సెనిక్) వలన గాని లేక దాని విషయుక్త మిశ్రమముల వలన గాని కలిగిన రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 7. | రేడియో ఆక్టివ్ పదార్థములు మరియు అయోనైసింగ్ రేడియేషన్‌ల వలన కలిగిన రోగములు. | రేడియో ఆక్టివ్ పదార్థముల లేక అయోనైసింగ్ రేడియేషన్‌ల చర్యకు గురిచేయు అన్ని పనులు |
| 8. | తారు, పిచ్, మట్టినూనెలము, ఖనిజ తైలము, అంత్రసీన్ లేక ఈ పదార్థముల యొక్క మిశ్రమములు, ఉత్పత్తులు లేక అవశేషముల వలన కలిగిన చర్మముయొక్క ప్రయిమరీ ఎపిథిలియోమటస్ క్యాన్సరు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |

| క్రమ సంఖ్య | వృత్తి సంబంధమైన రోగము | ఉద్యోగము |
|---|---|---|
| 9. | (అలిపాటిక్ అండరోమాటిక్ శ్రేణుల) హైడ్రోకార్బన్ల విషయుక్త హాలోజన్ ఉత్పత్తుల వలన కలిగిన రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 10. | కార్బన్ డైసల్ఫైడ్ వలన కలిగిన రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 11. | ఇన్‌ఫ్రా-రెడ్ రేడియేషనుల వలన వృత్తి సంబంధమైన కాటరాక్టు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 12. | మాంగనీస్ వలన గాని దాని విషయుక్త మిశ్రమముల వలనగాని కలిగిన రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 13. | ఇతర అంశములలో చేర్చబడని భౌతిక, రసాయనిక లేక జీవాను ఏజంట్ల వలన కలిగిన అన్ని రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 14. | ధ్వని వలన శ్రవణశక్తి తగ్గుట. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 15. | డీ-నైట్రోఫీనాల్ లేక అనురూప లేక ప్రత్యామ్నాయ డీ-నైట్రోఫీనాల్ వలన గాని అట్టి పదార్థముల లవణముల వలనగాని జరిగిన విష ప్రయోగము. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 16. | బెరీలియమ్ వలన గాని దాని విషయుక్త మిశ్రమముల వలన గాని కలిగిన రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 17. | కాడ్మియమ్ వలన గాని దాని విషయుక్త మిశ్రమముల వలన గాని కలిగిన రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 18. | పని ప్రక్రియనుబట్టి తప్పక కలుగునని గుర్తింపబడిన సెన్సిటైజింగు ఏజెంట్ల ద్వారా కలిగిన వృత్తి సంబంధమైన ఆస్థమ | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 19. | ఫ్లోరిన్ వలన గాని దాని విషయుక్త మిశ్రమముల వలన గాని కలిగిన రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 20. | నైట్రో గ్లిసరిన్ వలనగాని ఇతర నైట్రో ఆసిడ్ ఈస్టర్స్ వలన గాని కలిగిన రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 21. | ఆల్కహాలు మరియు కీటోనుల వలన కలిగిన రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |

| క్రమ సంఖ్య | వృత్తి సంబంధమైన రోగము | ఉద్యోగము |
|---|---|---|
| 22. | శ్వాస స్తంభనము చేయునట్టి కార్బన్ మోనోక్సైడ్ మరియు దాని విషయుక్త ఉత్పత్తులు హైడ్రోజన్ సల్ఫైడ్ వలన కలిగిన రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 23. | అస్బెస్టాస్ వలన కలిగిన ఊపిరితిత్తి కాన్సరు మరియు మసోథీలియోమాస్. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 24. | మూత్రకోశము లేక మూత్రపిండము లేక యూరేటర్ యొక్క ఎపిథీయల్ లైనాన్ ప్రయిమరీ నియోప్లాసమ్. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| | <u>భాగము – సి</u> | |
| 1. | స్క్లెరోజెనిక్ మినరల్‌డస్టు (సిలికోసిస్, ఆంత్రావోసిలి కోసిస్ అస్బెస్టాస్) మరియు సిలికో–ట్యూబర్‌కూలోసిస్ వలన కలిగిన న్యూయోకోనోసిస్: అయితే పర్యవసానం వల్ల కలిగిన అశక్తత లేక మరణము కలిగించుటలో సిలికోసిస్ ముఖ్య కారణమై ఉండవలెను. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 2. | బాగానోసిసిస్ | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 3. | దూది, జనపనార మరియు సిసాల్ ధూళి (బైసినోసిస్) వలన కలిగిన బ్రాంకో పల్మనరీ రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 4. | సేంద్రియ ధూళిని పీల్చుటం వలన కలిగిన ఎక్స్‌ట్రిన్సిక్ అలెర్జిక్ అల్వీలిటీస్. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |
| 5. | గట్టి లోహముల వలన కలిగిన బ్రాంకో పల్మనరీ రోగములు. | సంబంధిత ముప్పుకు గురిచేయు అన్ని పనులు. |

## అనుసూచి – IV

(పరిచ్ఛేదము 4 చూడుము)

శాశ్వత అశక్తత లేక మరణము విషయములో నష్టపరిహార మొత్తమునకు సమానమైన ఏకరాశి మొత్తమును లెక్కవేయుటకు కారణాంకములు.

| నష్టపరిహారము చెల్లింపవలసినదైన దినమునకు అవ్యవహితపూర్వపు కార్మికుని కడపటి జన్మదినమున వయస్సు పూర్తి అయిన సంవత్సరములు | | కారణాంకములు |
|---|---|---|
| 16కు మించని | .. | 228.54 |
| 17 ,, | .. | 227.49 |
| 18 ,, | .. | 226.38 |
| 19 ,, | .. | 225.22 |

| నష్టపరిహారము చెల్లింపవలసినదైన దినమునకు అవ్యవహితపూర్వపు కార్మికుని కడపటి జన్మదినమున వయస్సు పూర్తి అయిన సంవత్సరములు | | కారణాంకములు |
|---|---|---|
| 20కు మించని | .. | 224·00 |
| 21 ,, | .. | 222·71 |
| 22 ,, | .. | 221·87 |
| 23 ,, | .. | 219·95 |
| 24 ,, | .. | 218·47 |
| 25 ,, | .. | 216·91 |
| 26 ,, | .. | 215·28 |
| 27 ,, | .. | 213·57 |
| 28 ,, | .. | 211·79 |
| 29 ,, | .. | 209·92 |
| 30 ,, | .. | 207·98 |
| 31 ,, | .. | 205·95 |
| 32 ,, | .. | 203·85 |
| 33 ,, | .. | 201·66 |
| 34 ,, | .. | 199·40 |
| 35 ,, | .. | 197·06 |
| 36 ,, | .. | 194·64 |
| 37 ,, | .. | 192·14 |
| 38 ,, | .. | 189·56 |
| 39 ,, | .. | 186·90 |
| 40 ,, | .. | 184·17 |
| 41 ,, | .. | 181·37 |
| 42 ,, | .. | 178·49 |
| 43 ,, | .. | 175·54 |
| 44 ,, | .. | 172·52 |
| 45 ,, | .. | 169·44 |
| 46 ,, | .. | 166·29 |
| 47 ,, | .. | 163·07 |
| 48 ,, | .. | 159·80 |
| 49 ,, | .. | 156·47 |
| 50 ,, | .. | 153·09 |
| 51 ,, | .. | 149·67 |
| 52 ,, | .. | 146·20 |
| 53 ,, | .. | 142·68 |
| 54 ,, | .. | 139·13 |
| 55 ,, | .. | 135·56 |
| 56 ,, | .. | 131·95 |
| 57 ,, | .. | 128·33 |
| 58 ,, | .. | 124·70 |
| 59 ,, | .. | 121·05 |
| 60 ,, | .. | 117·41 |
| 61 ,, | .. | 113·77 |
| 62 ,, | .. | 110·14 |
| 63 ,, | .. | 106·52 |
| 64 ,, | .. | 102·93 |
| 65 ,, | .. | 99·37 |
| 66 ,, | .. | 99·37 |